## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
5
సంచిక
1-2
వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

**02-09 జనవరి 2020, 06-13 జమాదిఉల్ అవ్వల్ 1441, హి.ఖ,**
**02-09 సులహ్ 1399, హి.శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنْ یَّنْصُرْکُمُ اللّٰہُ فَلَا غَالِبَ لَکُمْ ۚ وَاِنْ یَّخْذُلْکُمْ فَمَنْ ذَا الَّذِیْ یَنْصُرُکُمْ مِّنْۢ بَعْدِہٖ ؕ وَعَلَی اللّٰہِ فَلْیَتَوَکَّلِ الْمُؤْمِنُوْنَ۝

మీకు అల్లాహ్ సహాయము ఉన్నచో మిమ్ములను ఎవడు జయించలేడు. అతడు మిమ్ములను వీడినచో అతని కెదురుగా మీకు సహాయము చేయు వాడెవడు?. విశ్వాసులు అల్లాహ్‌నే విశ్వసించ వలెయును.

(ఆలే ఇమ్రాన్: 161)

**విశ్వాసులు కూడ ప్రపంచంలో వివిధ పేర్లతో పిలువబడుచున్న దైవ సామిప్యపు స్థాయిని కల్గియున్నటు వంటి వారితో జగడమాడటం, ఎదురించడం వంటివి చేయరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.**
**కావున విశ్వాసునికి ఎదురు పడినప్పుడు అతని నుండి తప్పుకొనుటకు ప్రయత్నించుము. ఆపై اِتَّقُوْا కు అనుగుణముగా ఉండుము. అంతేగాని మీరు అసత్యులుగా గుర్తించబడి మీ తప్పిదానికి శిక్షను అనుభవించు వరకు తెచ్చుకొనకుము.**
**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### విశ్వాసుని దివ్యదృష్టి నుండి దూరముండవలెను:

اِتَّقُوْا فِرَاسَةَ الْمُؤْمِنِ లో తెల్పినట్లుగా విశ్వాసుని దివ్యదృష్టి నుండి దూర ముండవలెను. ఎందుకనగా మీ దృష్టి అసహజమైనది. వారి దృష్టి సహజసిద్ధ మైనది. మీవి కేవలం మాటలు, వారివి ఆచరణలు. వారి ఉదా॥ ఒక గడియారం నడుస్తున్నట్లుగా ఉండును. దాని భాగాలు దానిని నడిపిస్తు న్నాయి. వర్షాకాలంలో మీరు 3 గంటల సమయాన్ని 7 గంటల సమయమని కూడ చెప్పవచ్చును. కాని సమయంను సూచించడం కోసమే తయారు చేయ బడిన గడియారం మాత్రం ఖచ్చితమైన సమయాన్ని తెల్పుతుంది. ఎలాంటి పొరపాటు చేయదు. కావున మీరు వారితో జగడమాడినచో అవమానం పొందడం కన్న మరేమి సాధించగలరు?. అదే విధముగా విశ్వాసులు కూడ ప్రపంచంలో వివిధ పేర్లతో పిలువబడుచున్న దైవ సామిప్యపు స్థాయిని కల్గియున్నటు వంటి వారితో జగడమాడటం, ఎదురించడం వంటివి చేయరనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కావున విశ్వాసునికి ఎదురు పడినప్పుడు అతని నుండి తప్పుకొనుటకు ప్రయత్నించుము. ఆపై اِتَّقُوْا కు అనుగుణముగా ఉ ండుము. అంతేగాని మీరు అసత్యులుగా గుర్తించబడి మీ తప్పిదానికి శిక్షను అనుభవించు వరకు తెచ్చుకొనకుము. ఎందుకనగా విశ్వాసుడు దేవుని అనుగ్రహమైన తేజస్సుతో చూచును. కాని మీకు ఆ తేజస్సు ఇంకా అనుగ్రహింపబడలేదు. అందుకే మీరు తప్పు దారులను అనుసరించ వచ్చును. కాని విశ్వాసుడు ఎల్లప్పుడు సన్మార్గములోనే నడుచును. అంధాకారంలో నడుచు వ్యక్తి దీపపు వెలుగులో నడుచు వ్యక్తితో పోటి పడగలడా?. ఎన్నడు పోటి పడలేడు. అందుకే అల్లాహ్ తాలా స్వయముగా هَلْ يَسْتَوِى الْاَعْمٰى وَالْبَصِيْرُ (అల్ అనామ్:51) అనగా అంధుడు, చూపు గలవాడు ఇద్దరు సమానులవుతారా?. ఎన్నడు కాలేరు. మనం ఈ విషయాన్ని గమణించిన తరువాత దానిని ప్రయోజనం పొందకపోవడం ఎంత పెద్ద తప్పిదమగును.

మొత్తానికి విశ్వాసుని దివ్యదృష్టి నుండి దూరముగా ఉండ వలెను. ఒక విశ్వాసుడిని ఎదురించడం వివేకవంతుడి లక్షణం కాదు. మేము ఇప్పుడు మీ ముందు ప్రస్తావించిన ఉదాహరణల ద్వారనే విశ్వాసుడిని గుర్తించవచ్చును. ఈ దైవజ్ఞానపు శక్తిప్రభావం అనుచరుల (రజియల్లాహు అనుహుమాల)పై కూడ పడింది. అదే విధముగా ప్రవక్తలు అలైహిస్సలాంలకు కూడ ఈ శక్తి ప్రభావంను ఒక దైవ సంకేతముగా అనుగ్రహించబడుతుంది. దీనినే దైవవాణి పరంపర అనినచో మేము ఎన్నడు వ్యతిరేకించేవారము కాదని వారు సమాధాన మిచ్చేవారు. వారు ఒక తెలియని భయానికి గురయ్యేవారు.

సంభాషించువారి స్థాయికి అనుగుణముగా వారి మాటలలో గొప్పదనం, వైభవాలుంటాయి. చూడండి, ప్రాపంచిక అధికారుల వద్దకు వెళు ్ళ చున్నప్పుడు కూడ ఒకరకమైన బాధ మరియు భయాలుంటాయి. వారి చేతులో కలము ఉన్నదనే భయాందోళనపు ఆలోచనలు కల్గును. అదే విధముగా విశ్వాసునికి దేవుడు అండగా ఉన్నాడని తెలుసుకున్న వారు వ్యతిరేకించడంను వదిలివేస్తారు. ఒకవేళ వారికి అర్థం కానిచో ఒంటరిగా కూర్చొని అందుకు కారణంను అన్వేషిస్తుంటారు. వ్యతిరేకించి ఆలోచిస్తుంటారు. మార్గం తెలిసిన వారిని, జ్ఞానం తెలిసిన వారిని అనుసరించాలనే విషయాన్ని ఇతరులు తప్పకుండా అర్థం చేసుకోవాలి. اِتَّقُوْا فِرَاسَةَ الْمُؤْمِنِ అను హదీస్‌లో కూడ ఈ అర్థమే, ఆంతర్యమే దాగియున్నాయి. అనగా ఒక విశ్వాసి ఏదేని విషయాన్ని తెల్పినప్పుడు అల్లాహ్ తాలాకు భయపడాలి. ఎందుకనగా వారు అల్లాహ్ తాలా వైపు నుండి మాట్లాడుతారు. ఇక్కడ ఆంతర్యమేమనగా, విశ్వాసుడు దేవుడిని ప్రేమించినప్పుడు దేవుని తేజస్సు అతనిని చుట్టు ముట్టుతుంది. ఆ తేజస్సు వారిని తనలో దాచుకుంటుంది. ఆపై మానవలోపాలను కొంత మేరకు భస్మం చేస్తుంది. మంటలో కాలిన ఇనుమును పోలినట్లు ఉండును. అయినా కూడ వారిలోని మానవగుణాలు, ఆరాధన భావాలు అంతరించిపోవు. ఈ ఆంతర్యమే قُلْ اِنَّمَآ اَنَا بَشَرٌ مِّثْلُكُمْ (కహఫ్: 111)అను సూక్తిలో తెలుపబడింది. వారిలో మానవ స్వభావాలుంటాయి. కాని అవి దైవధ్యానపు రంగులో దాగి ఉ ంటాయి. వారి శక్తులన్ని, అవయవాలన్ని దైవమార్గములో దేవుని ఆకాంక్ష మేరకు అతని కోరికలకు ప్రతిరూపాలుగా నిలుస్తాయి. వారిలోని ఈ ప్రత్యేకతే కొన్ని కోట్ల ప్రజల ఆధ్యాత్మిక క్రమశిక్షణకు రక్షణగా నిలుస్తుంది. పోషకుడనే లక్షణానికి పూర్తి ప్రతీకగా నిలుస్తుంది. ఒకవేళ అలా కానిచో ఒక ప్రవక్త ఇంతటి వ్యతిరేకత ఉన్నప్పటికి మార్గదర్శకుడిగా, సన్మార్గుడిగా మారలేడు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట103-104, ప్రచురణ 2018, ఖాదియాన్)

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము. . మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

బద్రీ అనుచరుల ప్రస్తావన క్రమంలో ప్రారంభించినట్టి ప్రసంగాల పరంపరను కొనసాగిస్తూ గత జుమా ప్రసంగంను నేను జర్మనీలో ప్రసంగించి నప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు తండ్రి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ గూర్చి ప్రస్తావన జరిగెను. ఆ క్రమంలో హజ్రత్ అబ్దుల్లాహ్ తండ్రి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌కు చెందిన ప్రస్తావన ఊహద్ యుద్ధంను గూర్చిన ప్రస్తావనలో ఉండెను.

అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఏ విధముగా వ్యవహరించినాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానులను గూర్చి ఏ విధముగా బాధకరమైన ఆరోపణలు చేసేవాడో వాటిని గూర్చి కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను. అందులో హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి)కు ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలు కూడ మనకు కనిపించును. అంతేగాకా అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాం గౌరవ మర్యాదలకు భంగం కల్గించినప్పుడు తన తండ్రిని ఎదురించుటకు కూడ ఎక్కడ వెనుకాడలేదనే విషయం కూడ మనకు తెలుస్తుంది.

ఓ రసూలుల్లాహ్! మీరు మదీనాకు రాకముందు అబ్దుల్లాహ్ బిన్ ఉబై మదీనాలో గౌరవనీయుడిగా ఉండేవాడు. అతని జాతి వారు అతనిని తమ రాజుగా ఎన్నుకొనుటకు సిద్ధమైనారు. కాని మీరు సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు రావడం వలన అతని ప్రయత్నాలన్ని నీరుగారిపోయాయి. అందుకే అతని హృదయంలో మీ పట్ల ఈర్ష్య గలదు. అందుకే మీరు అతని మాటలను పట్టించుకొనకండి. అతనిని క్షమించి వేయండి అని సలహానిచ్చిరి.

అనంతరం మరో అపవిత్ర ఆరోపణ హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్హాపై దాంబికులు మోపిరి. దీనికి మూలము కూడ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ అయ్యెను. ఈ సంఘటన కూడ బనూ ముస్తలక్ యుద్ధము నుండి తిరిగి వస్తుండగా జరిగెను. ఇందులో పవిత్రురాలైన హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హాపై నీచమైన ఆరోపణలు మోపబడెను. ఈ ఆరోపణలకు కారణం కూడ అబ్దుల్లాహ్ బిన్ ఉబైయే. ఈ ఉఫ్క్ ఘటనను గూర్చి గత సంవత్సరం చివరి జుమాలో వివరముగా ప్రస్తావించడం జరిగింది.

ఒక రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ఈ విషయము గురించి ప్రశ్నించిరి. నేనిట్లు సమాధానము చెప్పితిని. ప్రజలు పరస్పరం మాట్లాడుకుంటున్న విషయమును మీరు విన్నారని నాకు తెలిసినది. నేను నిరపరాధినని అల్లాహ్‌కు తెలుసు. నేను అటువంటి పని చేయలేదని మీకు చెప్పినచో మీరు నన్ను సత్యవంతురాలిగా నమ్మరు. నేను నిరపరాధినని అల్లాహ్‌కు తెలుసు. అయినను నేను ఈ విషయమును ఒప్పుకున్నచో మీరు నన్ను నిజము చెప్పినట్లు నమ్ముదురు. మీకు, నాకు మధ్య యూసుఫ్ తండ్రి వలె తప్ప నాకు మరెలాంటి ఉదాహరణ కనిపించడం లేదు.

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావింతును. జుమా తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. మొదటి జనాజ గౌ॥ అమ్తుల్ హఫీజ్ గారిది. వీరు గౌ॥ మౌలానా ముహమ్మద్ ఉమర్ కేరళ, ఇండియా గారి సతీమణి. అక్టోబర్ 20వ తేదీన 72 సం॥ల వయసులో మృతి చెందిరి. انالله وانا اليه راجعون, రెండవ జనాజ చౌధ్రీ ముహమ్మద్ ఇబ్రాహీమ్ గారిది. మాస పత్రిక అన్సారుల్లాహ్ పాకిస్తాన్‌కు వీరు మేనేజర్, పబ్లిషర్‌గా వుండిరి. అక్టోబర్ 16వ తేదీన 83 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انالله وانا اليه راجعون, మూడవ జనాజ గౌ॥ రాజా మన్‌సూద్ అహ్మద్ గారిది. వీరు రాజా ముహమ్మద్ నవాజ్ పిండ్‌దాద్ ఖాన్ కీ॥ శే॥ గారి కుమారులు. అక్టోబర్ 19వ తేదీన సుదీర్ఘ కాలము అనారోగ్యముతో బాధపడి 69 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انالله وانا اليه راجعون, నాలుగవ జనాజ గౌ॥ సాలిహా అన్వర్ అబూ గారిది. కీ॥ శే॥ అన్వర్ అలీ అబూ సింధ్ గారి సతీమణి. వీరు అక్టోబర్ ఒకటవ తేదీన మృతి చెందారు. انالله وانا اليه راجعون అల్లాహ్ తఆలా వీరిని క్షమించి, కరుణించుగాక! వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక!.

సయ్యద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ (క్రీ.శ. 15 నవంబర్ 2019 ( 15 నభువ్వత్ 1398 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

బద్రీ అనుచరుల ప్రస్తావన క్రమంలో ప్రారంభించినట్టి ప్రసంగాల పరంపరను కొనసాగిస్తూ గత జుమా ప్రసంగంను నేను జర్మనీలో ప్రసంగించి నప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు తండ్రి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ గూర్చి ప్రస్తావన జరిగెను. ఆ క్రమంలో హజ్రత్ అబ్దుల్లాహ్ తండ్రి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌కు చెందిన ప్రస్తావన ఊహద్ యుద్ధంను గూర్చిన ప్రస్తావనలో ఉండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యువకుల అభిప్రాయమును స్వీకరిస్తూ మదీనా నుండి బయటికి వెళ్ళి శత్రువులను ఎదురించాలని నిశ్చయించుకొని బయలుదేరినారు. ఆ క్రమంలో అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ ముందుగా తమ మిత్రులను వెంట తీసుకొని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కలిసి బయలు దేరెను. కాని ఉహద్ ప్రాంతమునకు చేరిన తర్వాత " ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా మాటను పట్టించుకోలేదు, మేము కోరిన విధంగా మదీనాలో వుండి శత్రువును ఎదురించలేదు. ఇదేమైనా యుద్ధమా? ఇది తమను తాము నాశనము చేసుకొనుటయే. నేను స్వయముగా నన్ను నాశనము చేయదలచుకోలేదు అని ఆరోపణలు చేస్తూ " తన 300 మంది అనుచరులను తీసుకొని మోసానికి పాల్పడుచు మదీనాకు తిరిగి వచ్చెను. మొత్తానికి అతనిలో ఆరంభము నుండే దాంబికముండెను. దాంబికుడు పిరికి వాడగును. ఈ పిరికితనము ఇక్కడికి చేరుకున్న తర్వాత బయటపడినది. మొత్తానికి అతడు తన సైన్యాన్ని తీసుకొని వెనుదిరిగిన తరువాత ముసల్మానుల వద్ద కేవలం 700 మంది సైనికులు మాత్రమే మిగిలి యుండిరి. (సీరత్ ఖాతమున్న బియ్యీన్ పుట 487).

ఆ తరువాత యుద్ధం జరిగింది. అందులో ముసల్మానులు విజయంను సాధించుచుండిరి. సుమారుగా పూర్తి విజయం లభించు సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును పూర్తిగా పాటించకుండా ముసల్మానులు ఆ గుహా ప్రాంతమును వీడి రావడం వలన ముసల్మానులకు చాలా నష్టాన్ని ఎదుర్కొవలసి వచ్చింది. ఈ పరిస్థితి తరువాత అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఏ విధముగా వ్యవహరించినాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానులను గూర్చి ఏ విధముగా బాధకరమైన ఆరోపణలు చేసేవాడో వాటిని గూర్చి కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను. అందులో హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి)కు ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలు కూడ మనకు కనిపించును. అంతేగాకా అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాం గౌరవ మర్యాదలకు భంగం కల్గించినప్పుడు తన తండ్రిని ఎదురించుటకు కూడ ఎక్కడ వెనుకాడలేదనే విషయం కూడ మనకు తెలుస్తుంది.

మొదట వారు ఏ విధముగా అపహాస్యం చేసేవారు అనే విషయం సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో స్పష్టముగా తెలుపడం జరిగింది. హజ్రత్ మిర్జా

బషీర్ అహ్మద్ (రజి) ఈ విధముగా వ్రాసారు. బదర్ యుద్ధంలో లభించిన విజయం వలన ముసల్మానుల పట్ల యూదులకు, దాంబికులకు ఏర్పడిన గౌరవ మర్యాదలు ఉహద్ యుద్ధం తగ్గి వారిలో ధైర్యం పెరుగసాగింది. ఒక విధముగా చూసినచో అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మరియు అతని మిత్రులు అందరి ముందే ముసల్మానులను ఎగతాలి చేసేవారు, దూషించేవారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 506) కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించి వేసేవారు. వారు (స) చూపిన ఈ మృదు స్వభావానికి వారిలో ప్రాయశ్చిత్తం, సిగ్గు కల్గుటకు బదులు హేళనలు, వెకిలి చేష్టలు చేయసాగిరి. దాంబికుల నాయకుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ వెకిలి చేష్టలు మరియు వారి కుమారుడైన హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి)కు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఉన్న ప్రేమాభిమానాలు ఈ ఒక్క ఘటణ ద్వారనే తెలుస్తుంది. హిజ్రి 5వ సం॥లో బనూ ముస్తలక్ యుద్ధము నుండి తిరిగి వస్తుండగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని రోజులు మరీసీ అనే ప్రాంతములో విడిది చేశారు. బనీ ముస్తలక్‌లోని ఒక నీటి చెలిమ పేరు మరీసీ. ఇక్కడొక సంఘటన సంభవించినది. ఆ సంఘటణ వలన ఒకవేళ అక్కడ ఉన్నవారు బలహీనులైన విశ్వాసులైనచో వారు పరస్పరం యుద్ధం చేసుకొనేవారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమయ స్ఫూర్తిని ప్రదర్శించడం వలన మరియు వారిలో ఉన్నటు వంటి ఆకర్షించు ప్రభావం వలన ఆ ఆపద అక్కడే ముగిసిపోయింది, ముసల్మానుల ఆ తగాద నుండి క్షేమముగా బయటపడ్డరు. ఆ ఘటణ ఈ విధముగా జరిగింది. "జహ్‌జహ" పేరు గల హజ్రత్ ఉమర్ గారి ఒక జీతగాడు మంచి నీరు త్రాగుటకు ఆ చెలిమ వద్దకు వెళ్ళెను. యాదృచ్ఛికంగా అప్పుడే అన్సార్ మిత్రపక్ష తెగకు చెందిన సినాన్ నామము గల మరో వ్యక్తి నీళ్ళు తీసుకొనుటకు అక్కడికి చేరుకొనెను. వీరిద్దరు మూర్ఖులు, తెలివి తక్కువ వారు. ఆ చెలిమ వద్ద వీరిద్దరు పరస్పరం కలహానికి పాల్పడిరి. ఆ క్రమంలో జహ్‌జహ సనాన్‌ను కొట్టెను. అందుకు సినాన్ ఓ అన్సార్ ప్రజలారా! నేను హింసకు గురైనాను, నన్ను కొట్టుచున్నాడు తక్షణమే నా సహాయమునకు చేరుకోండి అని గట్టిగా అరవడం మొదలు పెట్టెను. సినాన్ తమ తెగవారిని పిలవడంను గమనించిన జహ్‌జహ తన మూర్ఖత్వంతో ఓ ముహాజిర్లారా! త్వరగా చేరుకోండని తన జాతిని పిలవడం మొదలు పెట్టెను. అన్సార్, ముహాజిర్లకు ఈ పిలుపు వినిపించెను. కనుక వారు తమ ఖడ్గములు చేత పట్టుకొని ఆ చెలిమ వైపు పరుగెత్తిరి. చూస్తుండగానే అక్కడ ఒక సమూహం ఏర్పడెను. క్షణం ఆలస్యమైనను మూర్ఖపు యువకుల వలన ఘోరమైన యుద్ధము మొదలయ్యే అవకాశముండెను. కాని కొందరు వివేకవంతులైన ముహజిర్లు, అన్సార్ కలిసి వెంటనే గుంపును చెదరగొట్టి సంధి కుదిర్చిరి.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలియగా ఇది మూర్ఖత్వ ప్రదర్శన అని తెలిపి, తమ అసంతృప్తిని వ్యక్తపర్చిరి. ఏదో ఒక రకంగా వివాదము సద్దుమణిగింది. కాని ఈ యుద్ధములో అనగా బనూ ముస్తలిఖ్ యుద్ధంలో పాల్గొన్న దాంబికుల నాయకుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్‌నకు ఈ విషయము తెలిసినప్పుడు ఆ దుష్టుడు మరల ఈ వివాదమును రెచ్చగొట్టదలచెను. తన అనుచరులను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, ముస్లిములకు వ్యతిరేకంగా చాలా ప్రేరేపించెను. ఈ నిరాశ్రయిలను, నిరాధారులను తలకెక్కిచ్చుకొని మీరు పెద్ద తప్పు చేశారని తమ అనుచరులతో అనెను. ఇకనైనా వారికి సహాయము చేయకుండా తమ చేతులు వెనక్కి తీసుకోవలెనని వారికి ఉచిత సలహానిచ్చెను. ఆ తరువాత స్వయముగా అతడు ముసల్మానులకు సహాయం చేయకూడదని వారి నుండి వేరుగా వెళ్ళిపోయెను. ఆ దుష్టుడు ఇంకా ఇట్లనెను.

لَئِنْ رَّجَعْنَآ اِلَى الْمَدِيْنَةِ لَيُخْرِجَنَّ الْاَعَزُّ مِنْهَا الْاَذَلَّ لَئِنْ رَّجَعْنَآ اِلَى الْمَدِيْنَةِ لَيُخْرِجَنَّ الْاَعَزُّ مِنْهَا الْاَذَلَّ

(అల్ మునాఫిఖూన్:9) పవిత్ర ఖుర్‌ఆన్‌లోని మునాఫిఖీన్ అధ్యాయములో ఈ విధముగా గలదు. అనగా మేము మదీనా వైపు తిరిగి వెళ్ళి అందరి కంటే ఎక్కువ గౌరవ మర్యాదలున్న వాడు, అందరికంటే నీచునిని అక్కడి నుండి తప్పక వెడలగొట్టుతాడా లేదా? అని కూడ అతడనెను. అప్పుడొక వినమ్రుడైన ముస్లిం బాలుడు జైద్ బిన్ అర్ఖమ్ అక్కడే కూర్చొని వుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అబ్దుల్లాహ్ నోటి నుండి వెలువడిన ఈ మాటలు వినగానే అతడు భరించలేక తన చిన్నాన ద్వారా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయాన్ని తెలిపెను. చూడండి పిల్లలు కూడ ఎంతటి వినమ్రతను, విధేయతను, ఎంతటి తెలివి తేటలను కల్గియుండేవారో అర్థమవుతుంది. ఏది మంచి విషయం, ఏది చెడు విషయం అనేది కూడ వారికి తెలిసేది. మొత్తానికి అతడు తన చిన్నాన ద్వారా ఆ విషయాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరవేసెను. ఆ సమయంలలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద హజ్రత్ ఉమర్ (రజి) కూడ కూర్చొని వుండిరి. వారీ పదములు విని కోపము, పౌరుషంతో రగిలిపోయిరి. ఓ దైవ ప్రవక్తా! ఈ దాంబికుని తల నరకాడనికి నాకు అనుమతి ఇవ్వండని వేడుకొనిరి. అందుకు హుజూర్ (స) ఉమర్! అలాంటి వాటిని పట్టించుకొనకుము, ముహమ్మద్ తన సహచరులను హతమారుస్తాడనే చర్చ ప్రజలలో జరుగుటను నీవు ఇష్టపడుతావా? అని శాంతిప జేసిరి. అనంతరం హుజూర్ (స) అబ్దుల్లాహ్ బిన్ ఉబై, అతని సహచరులను పిలిపించి, నేను వింటున్న ఈ సంఘటన ఏమిటని ప్రశ్నించిరి. మేము ఇలాంటి మాటలు మాట్లాడలేదని వారు ప్రమాణములు చేసి చెప్పిరి. ఆ సమయంలో కొందరు అన్సార్‌లు కూడ వారికి వత్తాసు పలుకుతున్నట్లుగా వీరు ఇలా మాట్లాడి ఉండరు, బహుశా జైద్ బిన్ అర్కమ్ పొరపాటు పడి ఉండవచ్చునని విన్నవించుకొనిరి. కావున ఆ సమయంలో హుజూర్ (స) అబ్దుల్లాహ్ బిన్ ఉబై మరియు అతని సహచరుల ప్రమాణాలను స్వీకరించి జైద్ బిన్ అర్కమ్ మాటలను కొట్టిపడేసిరి. అందువలన జైద్ (రజి)కు చాలా బాధ కల్గింది. కాని తరువాత నేను చదువి వినిపించిన పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తి అవతరించి జైద్ సత్యవంతుడని, దాంబికులు అసత్యవంతులని సాక్ష్యమిచ్చినది.

ఒకవైపు ఆం హజ్రత్ సల్లల్లాహు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌ను పిలిపించి జరిగిన వాస్తవాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నిస్తూనే మరోవైపు వెంటనే ఇక్కడి నుండి బయలుదేరుటకు తగిన ఏర్పాట్లు చేయమని హజ్రత్ ఉమర్ (రజి)కు ఆదేశాలు జారి చేసిరి. అప్పుడు సమయం మిట్ట మధ్యాహ్నం, సాధారణముగా ఆ సమయంలో హుజూర్ (స) ప్రయాణాలు చేయరు. ఎందుకనగా అరబ్ ప్రాంతములో ఉన్న వాతవరణం దృష్ట్యా ఆ సమయంలో చాలా ఎక్కువగా వేడి ఉంటుంది. అలాంటి ఉష్ణోగ్రతలు గల సమయంలో ప్రయాణం చేయడం చాలా బాధ కరముగా ఉంటుంది. కాని హుజూర్ (స) మాత్రం అక్కడ నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా అక్కడి నుండి బయలు దేరడమే సబబుగా భావించిరి. కావున హుజూర్ (స) ఆదేశానుసారం వెంటనే ఇస్లామీయ సైన్యం అక్కడి నుండి మదీనాకు బయలు దేరింది. బహుశా ఆ సమయంలోనే కావచ్చును ఔస్ తెగకు చెందిన ఒక ప్రముఖ నాయకుడు ఉసయ్యద్ బిన్ హుజైర్ అన్సారి (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ దైవ ప్రవక్తా! సాధారణముగా మీరు ఇలాంటి సమయంలో ప్రయాణాలు చేయరు. కాని ఇప్పుడు ఇంత అకస్మాత్తుగా ప్రయాణం చేయుచున్నారు కారణం ఏమిటి? అని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ (స) ఉసైద్! అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఏమన్నాడో నీకు తెలియదా?. మేము మదీనాకు చేరుకున్న తరువాత గౌరవ మర్యాదలు గల వ్యక్తి గౌరవ మర్యాదలు లేని వ్యక్తిని మదీనా నుండి వెలివేయును అని అతడు పలికినాడు. అందుకు ఉసైద్ (రజి) ఓ దైవ ప్రవక్తా! మీరు చెప్పునది నిజమే. అంతేగాకా ఒకవేళ మీరు కోరుకున్నచో మీరు అబ్దుల్లాహ్‌ను మదీనా నుండి వెలివేయవచ్చును. ఎందుకనగా దైవ సాక్షిగా తెల్పుచున్నాను. గౌరవ మర్యాదలు గల వ్యక్తులు మీరే, అతడు కాదు. అతడు నీచుడు అని నిరభ్యంతరంగా సమాధానమిచ్చిరి. మరల ఉసైద్ బిన్ హుజైర్ ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు మదీనాకు రాకముందు అబ్దుల్లాహ్ బిన్ ఉబై మదీనాలో గౌరవనీయుడిగా ఉండేవాడు. అతని జాతి వారు అతనిని తమ రాజుగా ఎన్నుకొనుటకు సిద్ధమైనారు. కాని మీరు సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు రావడం వలన అతని ప్రయత్నాలన్ని నీరుగారిపోయాయి. అందుకే అతని హృదయంలో మీ పట్ల ఈర్ష్య గలదు. అందుకే మీరు అతని మాటలను పట్టించుకొనకండి. అతనిని క్షమించి వేయండి అని సలహానిచ్చిరి. కొంత సమయం తరువాత అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ కుమారుడు హబ్బాబ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి అందోళన చెందుతూ చేరుకొనెను. తరువాత కాలంలో హబ్బాబ్ పేరును హుజూర్ (స) అబ్దుల్లాహ్‌గా నామకరణం చేసిరి. వీరు చాలా వినమ్రత గల అనుచరులు. వారు ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు నా తండ్రి చేసిన చెడు పనులకు అతనిని హతమార్చాలని ఆదేశించినట్లు తెలిసింది. ఒకవేళ మీరు నిజముగా ఈ విధముగానే ఆదేశించినచో మీరు

నాకు అనుమతినివ్వండి. నేనే నా తండ్రి తలను నరికి మీ కాళ్ళ వద్ద పడవేయు దును కాని మీరు మరొకరికి ఈ ఆదేశము ఇవ్వకండి. ఎందుకనగా మూర్ఖత్వ కాలపు ఆలోచన కలిగి నా తండ్రి హంతకునికి ఏదో రకంగా నేను నష్టము కలిగించే అవకాశమున్నది. అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశిస్తున్నను నేను నరకములో పడుతానని విన్నవించుకొనెను. అందుకు వారు (సల్లం) వారికి నచ్చచెప్పి మేము అలాంటి నిర్ణయమేమి తీసుకోలేదు. మేము ఎట్టి పరిస్థితిలో నైనా నీ తండ్రితో ప్రేమానురాగముతో వ్యవహరించెదము అని తెల్పిరి.

కాని అబ్దుల్లాహ్‌కు తన తండ్రికి వ్యతిరేకంగా ఎంత కోపముండెననగా ఇస్లామీ సైన్యము తిరిగి మదీనాకు చేరుకుంటున్నప్పుడు అబ్దుల్లాహ్ తన తండ్రి దారికి అడ్డంగా నిలబడి "అల్లాహ్ ప్రమాణముగా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరికంటే మర్యాదగల వారు, నువ్వు అందరి కంటే హీనుడవు అని నీ నోటితో అంగీకరించనిదే నేను నిన్ను మదీనాలోకి వెళ్ళనివ్వను" అని పట్టుపట్టెను. అబ్దుల్లాహ్ ఎంత గట్టిగా, ఆవేశముతో తన తండ్రిపై ఒత్తిడి చేశారనగా అతడు విధి లేక ఈ పదములను తన నోటితో చెప్పెను. అప్పుడు అబ్దుల్లాహ్ అతనికి దారిచ్చిరి. (సీరత్ ఖాతమున్నబీయీన్ పుట 557, 559, 561).

ఇబ్నే ఉసైద్ ఈ పదాలలో ఈ ఘటనను వినిపించారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యాన్ని మదీనాకు వెళ్ళుటకు ఆదేశించినప్పుడు ఆ సమయంలో అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌ను అతని కుమారుడు హజ్రత్ అబ్దుల్లాహ్ మార్గ మధ్యలో అడ్డుకొనెను. ఫలితముగా అతడు ఒంటెపై నుండి క్రిందికి దిగి వచ్చెను. అప్పుడు తన తండ్రితో నీవు నీచుడవు, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గౌరవనీయుడని నీవు అంగీకరించనంత వరకు నేను నిన్ను విడిచి పెట్టను అని వాదించసాగెను. అక్కడికి చేరుకున్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వదిలి పెట్టుమని సూచించిరి. ఆ దృశ్యాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ చూసిరి. అందుకే అతనిని వదిలి పెట్టమని ఆదేశించిరి. ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నా జీవితంపై ప్రమాణం! అతడు మనలో జీవించి ఉన్నంత కాలం మేము అతనితో నిశ్చయముగా మంచిగానే వ్యవహరించెదము అని తెల్పిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి పుట 50, ఘజ్వాతు రసూలుల్లాహ్ అల్ మర్సియూ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990). ఇది అత్తబుకాతుల్ కుబ్రాలో పొందుపర్చడం జరిగింది. ఇదియే గాకుండా మరల పేర్కొను విషయమేమనగా, హజ్రత్ అబ్దుల్లాహ్ తండ్రి అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఇలా అనెను. **ల యుఖ్రిజన్నల్ అఅజ్జు మిన్‌హల్ అజల్లి** అనగా గౌరవ ప్రదమైన వ్యక్తి లేదా సమాజం గౌరవంలేని వ్యక్తిని లేదా సమాజంను తమ నగరం నుండి వెలివేయును. హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! అతడే నీచుడు, మీరే గౌరవం గలవారు. స్వయముగా కుమారుడే తన తండ్రిని గూర్చి ఇలా తెలిపెను. (అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 941, అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారి. దరుల్ జీల్ బెహ్రూత్ బెహ్రూత్)

అనంతరం మరో అపవిత్ర ఆరోపణ హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హాపై దాంబికులు మోపిరి. దీనికి మూలము కూడ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ అయ్యెను. ఈ సంఘటన కూడ బనూ ముస్తలక్ యుద్ధము నుండి తిరిగి వస్తుండగా జరిగెను. ఇందులో పవిత్రురాలైన హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హాపై నీచమైన ఆరోపణలు మోపబడెను. ఈ ఆరోపణలకు కారణం కూడ అబ్దుల్లాహ్ బిన్ ఉబైయే. ఈ ఉఫ్క్ ఘటనను గూర్చి గత సంవత్సరం చివరి జుమాలో వివరముగా ప్రస్తావించడం జరిగింది. (అనగా 14 డిసెంబర్ 2018, ప్రచురణ జనవరి 4, 2019) కాని ఇక్కడ కూడ నేను సంక్షిప్తముగా ప్రస్తావించెదను. హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఈ కథనమును కూడ పూర్తిగా ప్రస్తావించడం లేదు, ఇందులో కొంత భాగాన్నే ప్రస్తావించడం జరుగుతుంది.

హజ్రత్ అయిషా రజియల్లాహు అన్‌హా ఇట్లు తెల్పిరి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడికైన ప్రయాణించ దలచినచో తమ భార్యా మణులలో చిట్టి వేసేవారు. ఆ చిట్టిలో ఎవరి పేరు వస్తుందో వారిని తమ వెంట తీసుకెళ్ళేవారు. కావున ఆ సాంప్రదాయం ప్రకారం ఈ ప్రయాణంలో కూడ హుజూర్ (స) చిట్టి వేయడం జరిగింది ఫలితముగా నా పేరు వచ్చినది. అలా నేను హుజూర్ (స) వెంట ప్రయాణించాను. ఆ సమయంలో పరదాను గూర్చిన ఆదేశాలు, ముసుగును గూర్చిన ఆదేశాలు అవతరించాయి. కావున నన్ను పల్లకిలో కూర్చోబెట్టేవారు, పల్లకితో సహా ఒంటెపై కూర్చోపెట్టేవారు. పల్లకితో సహా క్రిందికి దించేవారు. అందులో ఒక కుర్చి ఉండేది. పరదాలు ఆ కుర్చికి వ్రేలాడేవి. అందులో నన్ను కూర్చోబెట్టేవారు, ఆ తరువాత ఒంటెపై ఆ పల్లకిని అమర్చేవారు. అలా మేము ప్రయాణిస్తూనే ఉన్నాము. చివరికి హుజూర్ (స) ఆ యుద్ధమును ముగించుకొని తిరిగి మదీనాకు ప్రయాణించిరి. మదీనాకు సమీపంలో చేరుకున్నకా బస చేశాము, ఆరోజు తెల్లవారు జామున సైన్యాన్ని బయలుదేరమని మరల హుజూర్ (స) ఆదేశించిరి. ఆ ఆదేశంను వినగానే నేను కూడ ప్రజలతో పాటు బయలు దేరుటకు సిద్దమయ్యాను. సైన్యాని కంటే ముందుకు వెళ్ళినా కాలకృత్యాలను తీర్చుకొని తిరిగి నా పల్లకి వద్దకు చేరుకున్నాను. ఆ తరువాత నా చాతిపై చేయి వేసుకోగా నా మెడకు ఉన్నటు వంటి హారాలలో ఒక నల్లటి హారము ఎక్కడో తెగి పడిపోయిందని గుర్తించాను. అందుకే దానిని వెతుకుతూ మరల ఆ బహిర్భూమి ప్రాంతానికి వెళ్ళాను. ఇంతలోనే ఒంటెను సిద్ధం చేయువారు అక్కడి వచ్చిరి, ఒంటెను సిద్ధం చేసి, నేను కూర్చునే పల్లకిని బహుశా నేను అందులోనే కూర్చొని ఉన్నాను అని భావించి ఒంటెపై అమర్చి ఒంటెను తీసుకొని అక్కడి నుండి బయలు దేరిరి. మొత్తానికి వారు ఒంటెను తీసుకొని వెళ్ళిపోయిరి. నేను నా హారమును వేతికి తీసుకొని వచ్చేవరకు సైన్యమంతయు అక్కడి నుండి వెళ్ళిపోయింది. కావున నేను ఆ పల్లకిలో లేను అనే విషయాన్ని గ్రహించి తిరిగి నేను బస చేసిన చోటుకు వచ్చేదరని భావించిన నేను నా బస ప్రాంతానికే చేరుకున్నాను. కాని అక్కడ కూడ ఎవరు లేకుండిరి. తప్పకుండా వచ్చేదరని భావించిన నేను అక్కడే కూర్చొని ఉన్నాను. అంతలోనే ఎప్పుడో నేను నాకు తెలియకుండానే నిద్రలోకి జారుకున్నాను. ఆ కాలంలో సైన్యం వెళ్ళిపోయిన తరువాత సైన్యాన్ని చెందిన ఏదేని వస్తువు ఎక్కడైన పడిపోయి ఉండవచ్చును అనే భావనతో వాటిని జమ చేసి తీసుకరావడం కొరకు సైన్యం వెళ్ళిన తరువాత ఆయా ప్రాంతాలకు చేరుకోవడం కోసం ఒక సైనికుడికి ఆ బాధ్యతను అప్పగించేవారు. ఈ క్రమంలోనే ఆ బాధ్యతపై సఫ్వాన్ బిన్ ముఅతల్ సల్మి జక్వాన్ గారు వచ్చిరి. ఉదయం వేళ వారు మేము బస చేయుచున్న ప్రాంతానికి వచ్చి చూడగా అక్కడ ఒక వ్యక్తి విశ్రాంతి తీసుకుంటున్నట్లు గమనించిరి. ముసుగుకు చెందిన ఆదేశాలు అవతరించుటకు ముందే వారు నన్ను చూసేవారు కావున వారు నన్ను అక్కడ చూసిన వెంటనే ఇన్నా లిల్లాహి అని పఠించిరి. వారు పఠించిన ఇన్నా లిల్లాహి శబ్దానికి నేను మేల్కొంటిని. మొత్తానికి అలా వారు తమ ఒంటెను కూర్చోబెట్టగా నేను దానిపై కూర్చున్నాను. వారు ఆ ఒంటెను పైకి లేపి దాని ముక్కు త్రాడు పట్టుకొని నడవ సాగిరి. ఒంటే వారిని అనుసరించ సాగింది. అలా మేము సైన్యం మధ్యాహ్నం వేళ విశ్రాంతి తీసుకొను చుండగా మేము వారి వద్దకు చేరుకున్నాము. మరల వారిట్లనిరి. నాశనం కావలసిన వారు నాశనమయ్యారు. అనగా ఆరోపణలు చేసి తమను తాము నాశనం చేసుకున్నవారు నాశనమయ్యారు. ఆ ఆరోపణలకు కూడ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మూల కారణం. మరల వారిట్లనిరి. మొత్తానికి మేము మదీనాకు చేరుకున్నాము. అక్కడ నేను ఒక మాసం పాటు అనారోగ్య మునకు గురైయ్యాను. నేను అనారోగ్యముగా ఉన్న సమయంలో నా గురించి ఆరోపణలు చేయువారు చేస్తూనే ఉన్నారు. బయట ఏమి జరుగుతున్నది అనే విషయం తెలియరాలేదు. కాని ఆ రోజులలో నేను ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను సరిగా పొందలేక పోయాను. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా గదిలోకి వచ్చునప్పుడు అస్సలాము అలైకుం అని పలుకేవారు, ఆ తరువాత నీ ఆరోగ్యం ఎలా ఉంది? అని ప్రశ్నించేవారు. అంతేగాని బయట చర్చించుకునే ఆ ఆరోపణలను గూర్చి ఏ మాత్రం నాకు తెలియదు. మరల ఇట్లనిరి. ఒక రోజు నేను ఉమ్మె మిస్తహ్‌తో కలిసి పెరటికి వెళ్ళితిని. అప్పుడు ఆమె ఆరోపితుల గురించి చెప్పెను. నేను ఇంటికి తిరిగి రాగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్దకు వచ్చి అస్సలాము అలైకుమ్ అనిరి. ఇప్పుడు నీ ఆరోగ్యమెలా వున్నది? అని వారడిగిరి. నన్ను మా తల్లిదండ్రుల వద్దకు పంపండి అని నేను వేడుకొంటిని. వారు నాకు అనుమతిచ్చిరి. నేను నా తల్లిదండ్రుల వద్దకు చేరుకొని ప్రజలు ఏమి మాట్లాడుకుంటున్నారు? అని నా తల్లిని అడిగితిని. వారిట్లనిరి. బిడ్డా! ఈ విషయము వలన నువ్వు చింతించకు. తృప్తిగా వుండుము. ప్రజలు ఇలాగే మాట్లాడుతారు. తర్వాత నేనిట్లంటిని. సుబ్‌హానల్లాహ్! ప్రజలు ఎలా

మాట్లాడుచున్నారు. ఆ రాత్రిని నేను ఎలా గడిపితిననగా ఉదయం వరకు నా కన్నీరు ఆగలేదు, నాకు నిద్ర కూడ పట్టలేదు. మొత్తానికి ఆ ఆరోపణలు ఒకరి నుండి మరొకరికి ప్రచారం చేస్తూనే ఉన్నారు. కొందరు అనుచరులతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సలహా కూడ తీసుకొనిరి. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. నా సేవకురాలైన బరీరహ్‌ను ఒక రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలిచి నీకు సందేహము కలుగు ఏదేని విషయము నువ్వు ఆయిషాలో చూచితివా? అని ప్రశ్నించిరి. బరీరహ్ ఇట్లు సమాధానమిచ్చెను. అస్సలు నేనేమి చూడలేదు. తమరిని సత్యముతో పంపిన అల్లాహ్ ప్రమాణముగా సందేహాస్పదమైన ఏ విషయము నేను హజ్రత్ ఆయిషాలో చూడలేదు. వారిలో నేను చూసిన లోపమేమనగా వారి చిన్న వయస్సు కావున బాల్యం వలన చాలా బాగా నిద్ర పోయేవారు. అలా పడుకున్న సమయంలో మేకలు వచ్చి వారు రొట్టెల కోసం కలిపిన పిండిని తినివెళ్ళిపోయేవి. అనగా కేవలం అజాగ్రత మాత్రమే. అధికముగా నిద్ర వచ్చేది. ఇది విని అదే రోజు అనుచరులనుద్దేశించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా భార్య గురించి నన్ను బాధ పెట్టిన వ్యక్తిని ఎవరు అదపు చేయగలరు?. నా భార్యలో మంచి తప్ప మరేమి నాకు తెలియదు. అనగా వారు ఆరోపణలు చేసిన వ్యక్తిని గూర్చి కూడ హుజూర్ (స) ఇట్లనిరి. వారు కూడ నా కుటుంబ సభ్యుల వద్దకు ఎన్నడు ఒంటరిగా రాలేదు. ఒకవేళ రావలసి వచ్చినచో నాతో పాటే వచ్చేవారు. వారిలో కూడ నేను మంచినే చూస్తున్నాను. ఎలాంటి చెడు వారిలో లేదు.

హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హా ఇట్లనిరి. ఒక రోజు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ఈ విషయము గురించి ప్రశ్నించిరి. నేనిట్లు సమాధానము చెప్పితిని. ప్రజలు పరస్పరం మాట్లాడుకుంటున్న విషయమును మీరు విన్నారని నాకు తెలిసినది. నేను నిరపరాధినని అల్లాహ్‌కు తెలుసు. నేను అటువంటి పని చేయలేదని మీకు చెప్పినచో మీరు నన్ను సత్యవంతురాలిగా నమ్మరు. నేను నిరపరాధినని అల్లాహ్‌కు తెలుసు. అయినను నేను ఈ విషయమును ఒప్పుకున్నచో మీరు నన్ను నిజము చెప్పినట్లు నమ్ముదురు. మీకు, నాకు మధ్య యూసుఫ్ తండ్రి వలె తప్ప నాకు మరెలాంటి ఉదాహరణ కనిపించడం లేదు. వారిట్లని యుండిరి.

فَصَبْرٌ جَمِيْلٌ ۭ وَاللّٰهُ الْمُسْتَعَانُ عَلٰي مَا تَصِفُوْنَ

అనగా సహనము పాటించుటయే మంచిది. మీరు భావిస్తున్న విషయములో అల్లాహ్ తఆలాతోటే సహాయము యాచించవలెను. ఈ సూక్తి యూసుఫ్ అధ్యాయంలలో గలదు. అనంతరం నేను ప్రక్కకు జరిగి నా పరుపుపై కూర్చొంటిని. అల్లాహ్ తఆలా నన్ను నిరపరాధిగా ప్రకటించునని నేను ఆశిస్తుంటిని. కావున నేను నిరపరాధినని అల్లాహ్ తఆలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలుపును. హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! వారింకా కూర్చున్న చోట నుండి కదలక ముందే వారి సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించే స్థితి మొదలయ్యెను. ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి) మరియు వారి భార్య ఇరువురు అక్కడే ఉన్నారు. ఇంటి నుండి ఎవరు కూడ బయటికి వెళ్ళలేదు. అందరు అక్కడే కూర్చోని ఉన్నారు. అంతలోననే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవరతణ ప్రారంభమయ్యెను, ఆ సమయంలో చాలా బాధ కల్గుచుండెను. శరీరం చెమటలతో తడిసి ముద్దయ్యేది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దైవవాణి అవతరించే స్థితి దూరమైనప్పుడు వారు హాస్యించుచూ ఆయిషా! అల్లాహ్ తఆలా నీ నిర్దోషిత్వమును ప్రకటించెను. కావున అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోఅని తెల్పిరి. ఆ తరువాత నన్ను అక్కడి నుండి లేచి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపమున కూర్చొమ్మని నా తల్లి నాకు చెప్పెను. అల్లాహ్ ప్రమాణముగా! నేను వారి వద్ద అసలే కూర్చోనని నేను సమాధానమిత్తిని. నేను వారికి కృతజ్ఞతలు తెలుపను. నేను లేచి వారి వద్దకు వెళ్ళను. అల్లాహ్‌కు తప్ప మరెవరికి కృతజ్ఞతలు తెలుపనని నేను నా తల్లికి బదులిచ్చాను. అల్లాహ్ తాలా వారిపై ఈ సూక్తిని అవతరించెను. ఇన్నల్లజీనా జావు బిల్ ఇఫికి ఉస్బతున్ మిన్‌కుం. అనగా ఆరోపణలు చేసిన వారు మీలోని ఒక వర్గీయులే. మొత్తానికి వారు ఎన్ని ఆరోపణలు చేసినను వారి (రజి) నిరపరాధి విషయాన్ని అల్లాహ్ తాలా ప్రకటించెను. ఈ విషయాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరింప జేసెను. మరల హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సత్య స్వప్నం ద్వారా లేక మరే విధముగానైన నా నిర్ధోషిత్వమును తెలుపునని నేను ఆశించుచుంటిని. అంతేగాని నా కోసం ఒక సూక్తిని పవిత్ర ఖుర్ఆన్‌లో అవతరింప జేయునని నేను ఊహించలేదు. (సహి బుఖారి, కితాబు ష్షాహాదత్, బాబ్ తహ్‌దీలున్నిసా బహఅజైయిన్ బఅజాఅ హదీస్ సంఖ్య 2661)

మొత్తానికి ఈ ఘటణ ఇంతటితో ముగిసిపోయింది. ఎన్నో ఆరోపణలు చేయబడ్డాయి, ఎన్నో చెడు పనులు చేశారు. అయినా కూడ దాంబికుల నాయకుడి పట్ల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా వ్యవహరించారో చూడండి. హజ్రత్ అబ్దుల్లాహ్(రజి) తండ్రి మరణించెను. అనగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బబిన్ సులూల్. అప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) తన తండ్రికి జనాజ నమాజ్‌ను చదువించండి అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వేడుకొనిరి. అంతేగాకా వారి తండ్రి పార్ధివ దేహాన్ని కప్పి పుచ్చుటకు ఒక చొక్కాను కూడ ఇవ్వమని అడిగిరి. తద్వారా వారి తండ్రిపట్ల మృదువుగా వ్యవహరించబడునని భావించ సాగిరి. వారి కోరిక మేరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక చొక్కాను అనుగ్రహించిరి. మరొక కథనములలో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) తండ్రి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మరణించినప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని తన తండ్రి శవాన్ని కప్పిపుచ్చుటకు ఒక చొక్కాను ఇవ్వమని, అతని జనాజ నమాజ్‌ను చదువించమని, అతడు క్షమించబడుటకు దుఆలు చేయమని అభ్యర్థించిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చొక్కాను వారికి బహుకరిస్తూ, శవాన్ని స్నానం చేయించి, దుస్తువులలో బంధించిన తరువాత నాకు కబురు చేయండి నేను వచ్చెదనని సెలవిచ్చిరి. తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడికి చేరుకొని జనాజ నమాజ్ చదువించు చుండగా, హజ్రత్ ఉమర్ (రజి) హుజూర్ (స)తో దాంబికుల జనాజ నమాజ్ చదువించకూడదని అల్లాహ్ తాలా మీకు తెల్పినాడు కదా అని గుర్తుచేసి అడ్డుకోసాగిరి. అందుకు హుజూర్ (స) అతని క్షమాపణల కొరకు దుఅ చేయుటకు, చేయకపోవుటకు తగిన అధికారాన్ని అల్లాహ్ తాలా నాకు అనుగ్రహించినాడు అని తెల్పి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జనాజ నమాజ్‌ను చదువించిరి. ఆ తరువాత అల్లాహ్ తాలా దాంబికుల జనాజ నమాజ్‌ను చదువించకూడదని ఖచ్చితముగా తెల్పినప్పుడు హుజూర్ (స) వారి జనాజ నమాజ్‌ను చదువించడం మానివేసిరి. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 941, అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారి, దారుల్ జీల్ బెహ్‌రూత్)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హుజూర్ (స) అక్కడి చేరుకునే లోపు వారు అతని శవాన్ని సమాదిలోకి దించిరి. కాని హుజూర్ (స) ఆ శవాన్ని బయటకు తీయించి, తమ కాళ్ళపై అతని తలను పెట్టుకొని తమ నోటిలోని ఉమ్మును తీసి అతని నోట్లో వేసి, అతని కోసం దుఆ చేసిరి. ఆ తరువాత తమ చొక్కాను విప్పి అతని శవానికి చుట్టి సమాధి చేసిరి.

(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, హల్ యక్రుజుల్ మయ్యత్

ప్రో॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

మినల్ ఖబ్ర్, హదీస్ సంఖ్య 1350).

మరొక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించిరి. బదర్ యుద్ధం ముగిసిన తరువాత అవిశ్వాసులలో బంధించబడిన ఖైధీలను ప్రవేశపెట్టడం జరిగింది. వారిలో అబ్బాస్ కూడ ప్రవేశపెట్టబడిరి. అప్పుడు వారి శరీరంపై దుస్తువులు లేకుండెను. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం చొక్కాను వేతుకసాగిరి. వారికి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఇచ్చిన చొక్కా సరిపోవునని గ్రహించిరి. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఆ చొక్కాను తొడిగించిరి. ఈ కారణం చేతనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మృతి చెందినప్పుడు తమ చొక్కాను విప్పి వారి శవానికి తొడిగించిరి.

ఇబ్నే ఉయ్యినా ఇట్లనిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో అతడు వినమ్రతతో వ్యవహరించెను కావున హుజూర్ (స) కూడ వారి పట్ల మర్యాద పూర్వకముగా వ్యవహరించిరి. (బుఖారి కితాబుల్ జిహాద్, బాబుల్ కస్వత్, లిల్ అసారి, హదీస్ 3008)

ఇలాంటి హదీస్ బుఖారి షరీఫ్‌లో పొందుపర్చినంత మాత్రమున ఇది సరైనదని మనం ఖచ్చితముగా చెప్పలేము. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సకలలోకాలకు కరుణామయుడిగా అవతరించెను. కేవలం అతడు చేసిన ఒక పని వలనే ఇలా నడుచుకున్నారని మనం నిర్ధారించలేము. ఎందుకనగా బదర్ యుద్ధం జరుగుచున్న సమయంలో ఇతడు అనగా అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ అవిశ్వాసుడిగానే యుండెను. ఒకవేళ అతడు తన చొక్కాను విప్పి ఇచ్చినాడని భావించినచో ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపై ఎన్నో ఉపకారములు చేసిరి. మొత్తానికి ఇది కరుణాస్వభావంతో కూడిన చర్య. ఇది కేవలం వారి కుమారుడైన హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) గారు ప్రదర్శించిన వినమ్రత వలనేనాం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మర్యాద పూర్వకముగా వ్యవహరించారని భావించవచ్చును. వారి కుమారుడు ఎల్లప్పుడు అన్ని విషయాలలో ఇస్లాం పట్ల పౌరుషాన్ని ప్రదర్శించేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవంను కూడ కాపాడునట్టి పనులే చేసేవారు. తమ విశ్వాసాన్ని కాపాడుకున్నారు, తన తండ్రితో కఠినముగా వ్యవహరించారు. కావున కుమారుడి మనశ్శాంతి కొరకు, అతనిని సంతోషపర్చుడం కొరకు వారి కోరిక మేరకు హుజూర్ (స) తమ చొక్కాను విప్పి అతనికి ఇచ్చిరి.

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ఇట్లనిరి. అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ చనిపోయినప్పుడు అతని అంత్యక్రియ ప్రార్థన చదివించాలని హుజూర్ (స)ను కొరబడెను. (ఈ కథనము స్వయముగా హజ్రత్ ఉమర్ (రజి)గారే ఉల్లేఖఖించిరి.) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడ్డప్పుడు నేను వారి వద్దకు వేగంగా వెళ్ళి ఇట్లంటిని. మీరు ఉబై బిన్ అంత్యక్రియ ప్రార్థన చదివింతురా? అతడు ఫలానా రోజు ఇలా మాట్లాడెను, ఫలానా రోజు అలా మాట్లాడెను అని అన్నింటిని నేను లెక్కింపజేశాను. నేను అతనికి వ్యతిరేకముగా అతని మాటలను గుర్తుచేశాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు నవ్వి, ఉమర్! తప్పుకో అనిరి. నేను చాలా పట్టుబట్టగా నాకు అధికారము ఇవ్వబడినది. కావున నేను చదివించాలని నిర్ణయించుకున్నాను అని సమాధానమిచ్చిరి. 70 సార్లు క్షమాపణ కోరినచో అతడు క్షమించబడునని నాకు తెలిసినచో నేను తప్పకుండా అంతకంటే ఎక్కువ క్షమాపణ కోరెదను. కనుక రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని అంత్యక్రియ ప్రార్థన చదివించి, తిరిగి వచ్చిన కొద్ది సమయములోనే బరా అధ్యాయపు రెండు సూక్తులు అవరతించినవి.

وَلَا تُصَلِّ عَلٰٓی اَحَدٍ مِّنۡہُمۡ مَّاتَ اَبَدًا وَّلَا تَقُمۡ عَلٰی قَبۡرِہٖ ؕ اِنَّہُمۡ کَفَرُوۡا بِاللّٰہِ وَرَسُوۡلِہٖ وَمَاتُوۡا وَہُمۡ فٰسِقُوۡنَ

అనగా వారిలో ఎవడేని మరణించినచో అతని కొరకు (జనాజా, మరణానంతపు), ప్రార్థన (నమాజ్) ఎన్నడును నీవు సలుపకుము. అతని సమాధిపై కూడ ఎన్నడు (ప్రార్థించుటకు) నిలువకుము. నిశ్చయముగా వారు అల్లాహ్‌ను, అతని ప్రవక్తను నిరాకరించిరి, వారు నేర చరితులుగా మరణించిరి.

(బుఖారి కితాబుల్ జనాయిజ్‌బాబ్ మా యక్రహు మిన్ సలాతిల్ అలల్ మునాఫికీన్, హదీస్ 1366).

నేటికి హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) ప్రస్తావన ముగిసింది. ఇతర అనుచరుల ప్రస్తావన తదుపరి జుమాలో ప్రస్తావించెదను.

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావింతును. జుమా తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును.

మొదటి జనాజ గౌ॥ అమ్తుల్ హఫీజ్ గారిది. వీరు గౌ॥ మౌలానా ముహమ్మద్ ఉమర్ కేరళ, ఇండియా గారి సతీమణి. అక్టోబర్ 20వ తేదీన 72 సం॥ల వయసులో మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون 1947 సం॥లో వీరు కేరళలో జన్మించిరి. వీరి వంశములో వీరి ముని తాత (తల్లి తరపున) ద్వారా అహ్మదియ్యత్ వచ్చినది. వారు కేరళ ఆరంభ అహ్మదీయులలో ఒకరు. వీరు చెన్నైలో ఆర్థిక కార్యదర్శి, కేరళలో సుదీర్ఘ కాలము వరకు సదర్ లజ్న ఇమా ఇల్లాహ్‌గా సేవలందించు అనుగ్రహము పొందిరి. క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్ఆన్, తహజ్జుద్ చదివేవారు. లజ్న, నాసిరాత్‌కు కూడ పవిత్ర ఖుర్ఆన్ చదివించేవారు. విధించిన, అదనపు ఉపవాసములన్నిటిని పాటించేవారు. తమ జీవిత చివరి సమయము వరకు మౌలానా ముహమ్మద్ ఉమర్ గారికి చాలా సేవలందించిరి. అతిథి మర్యాదలు, ప్రజా సేవా కార్యక్రమాలలో చాలా ఆసక్తి కలిగి వుండేవారు. చాలా పుణ్యస్త్రురాలు. ఖిలాఫత్ పట్ల అనిర్వచనీయ అభిమానము కలిగివుండిరి. వారు నియమితులైన ప్రతి చోట్ల మస్జిద్‌కు మిషన్ హౌజ్‌కు వచ్చే వారితో చాలా వినమ్రతగా వ్యవహరించే వారు. చాలా సహృదయంతో సేవలందించేవవారు. మరణించే ముందు వారికి మూడు సార్లు గుండె నొప్పి వచ్చెను. మూడవ సారి గుండె నొప్పి వచ్చినప్పుడు నా మరణ సమయము సమీపించినది, అందరికి నా సలాం చెప్పండి అని మౌల్వీ ఉమర్ గారికి చెప్పిరి. అనంతరం గట్టిగా మూడుసార్లు అల్లాహు అక్బర్ అనిరి. ఇలా వారు అల్లాహ్ తఆలా ఆస్థానములో చేరిరి. వీరు వసియ్యత్ చేసివుండిరి. వీరి వెనుక నలుగురు కుమార్తెలున్నారు. పీ, ఎస్ కార్యలయంలో తమిళ లేఖలను పరిశీలించు విభాగంలో స్వచ్ఛంధముగా సేవలందిస్తున్న మన మన్సూర్ అహ్మద్ గారి అత్తగారు వీరు.

మౌల్వీ ముహమ్మద్ ఉమర్ గారు ఈ విధముగా వ్రాస్తున్నారు. 1961లో నేను మౌల్వీ ఫాజిల్ డిగ్రిని పూర్తి చేసుకున్న తరువాత నా మొదటి నియామకం మదర్సతుల్ అహ్మదియ్యలో జరిగింది. ఆ తరువాత హైద్రాబాద్‌లో నియామకం జరిగింది. అక్కడ ఒక సంఘటన చోటు చేసుకుంది. 1967లో వచ్చిన భారి తుఫాన్ వరదల వలన హైద్రబాద్‌లో ఉన్నటువంటి జూబ్లి హాల్ మొదటి అంతస్తులో నమాజ్ సల్పేవారు, ప్రక్కనే కార్యాలయం ఉండేది. రెండవ అంతస్తు మహిళల నమాజ్ కొరకు ప్రత్యేకించబడింది. మూడవ అంతస్తులో మిషన్ హౌజ్ ఉండేది. ఆ వరదల వలన ఆ భవనపు అధిక భాగం ఒక్కసారిగా కూలిపోయింది. మరల ఇట్లు వ్రాసిరి ఆ సమయంలో నేను అక్కడ లేకుంటిని. మధ్యాహ్నం మిషన్ హౌజ్‌కు చేరుకోగా ఆ భవనం మొత్తం కూలి క్రిందపడ పోవడంను చూసి ఆశ్చర్యపోయాను. కేవలం ఒక మూల మాత్రమే సురక్షితముగా ఉన్నది. ఆ మూలలోనే నా భార్య మూడు నెలల పసిపాపను ఎత్తుకొని నిస్సహాయ స్థితిలో నిలబడి ఉంది. ఆ సమయంలో ఆ కూలిపోవడంను చూసినచో నా భార్య మరియు మూడు నెలల పసి పాప సురక్షితముగా ఉ

**ఇమామ్ వాఖ్యములు**

**“ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు”**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)**

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

**ఇమామ్ వాఖ్యములు**

**“ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును”**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

ఒడడం ఊహించని పరిణామం. వారు నిలబడి యున్న మూల చాలా క్రింది భాగంలో శిథిలాలు గలవు. కావున వారు క్రిందికి దిగే స్థితిలో లేకుండిరి. అగ్నిమాపక సిబ్బంది ఒక నిచ్చెను తీసుకవచ్చినప్పటికి వారిలో ఎవరు కూడ తల్లిని, బిడ్డను కాపాడుటకు సహసించలేక పోవుచున్నారు. కాని వారిలో ఉన్నటు వంటి ఒక వృద్ధ సిబ్బంధి చివరికి నా ప్రాణాలు పోయినా సరే నేను వారిని కాపాడుతానని చెప్పి ముందుగా బిడ్డను ఆ తరువాత తల్లిని క్రిందికి దించిరి. అలా ఒక అద్భుతం వలన తల్లి బిడ్డలు ఇరువురు సురక్షితముగా బయట పడ్డారు. మరల ఇట్లనిరి. ఎంతో సహనంతో అన్నిచోట్ల నాకు సహకరిస్తూనే వచ్చారు. ఆ తరువాత కాలంలో కేరళలో నియమించ బడినప్పుడు సుమారు 15 సంవత్సరాల వరకు వారు సదర్ లజ్నా ఇమా ఉల్లాహ్ కేరళగా బాధ్యతలను నిర్వహించు భాగ్యమును పొందిరి. ఎంతో ఉత్తమముగా తమ బాధ్యతలను నెరవేర్చిరి. 2007 నుండి 2014 వరకు వీరు నాజిర్ ఇష్లావ ఇర్షాద్‌గా నియమితులైనప్పుడు వీరు ఖాదియాన్‌లో సేవలందించారు. ఆ సమయంలో బైఅతు ద్దుఆకు వెళ్ళి చాలా గొప్పగా దుఆలు చేసేవారు. ఆ తరువాత 2015లో వీరికి కాబా సందర్శన భాగ్యం లభించినది. ఉమర్ సాహెబ్ గారు ఈ విధముగా వ్రాసారు. ప్రతిరోజు ఫజర్ నమాజ్ సల్పిన తరువాత పవిత్ర ఖుర్ఆన్ పఠణం చేసేవారు. హదీస్‌లను అధ్యాయణం చేసేవారు. ఇవి వారి దినచర్యలు. వారు మరణించిన రోజు కూడ వారు తమ అలవాటు ప్రకారముగా నడుచుకొను భాగ్యమును పొందినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలను కూడ చాలా ఇష్టంగా పఠించేవారు. అంతేగాకా లోక జ్ఞానంను పెంచుకోవడంలో కూడ చాలా ఎక్కువ ఆసక్తిని కనబర్చేవారు. ఒక మురబ్బి భార్యకు ఇలాంటి ప్రత్యేకతలే ఉండాలి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారిలో ఈ ప్రత్యేకతలు ఉన్నాయి. మురబ్బీలకు, ముబల్లీఘ్‌ల స్థానం చాలా గొప్పదని భావించి వారితో చాలా మర్యాదగా వ్యవహరించేవారు. అతిథుల ఆతిథ్యంలో ఎలాంటి తేడాను రానిచ్చేవారు కాదు. అల్లాహ్ వీరిని కరుణించి క్షమించుగాక! వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వీరి దుఆలకు వీరి సంతానము వారసత్వము పొందుగాక!.

రెండవ జనాజ చౌధ్రీ ముహమ్మద్ ఇబ్రాహీమ్ గారిది. మాస పత్రిక అన్సారుల్లాహ్ పాకిస్తాన్‌కు వీరు మేనేజర్, పబ్లిషర్‌గా వుండిరి. అక్టోబర్ 16వ తేదీన 83 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انا لله وانا الیہ راجعون 1957లలో మొదటిసారిగా వీరు సెక్రటరి అన్సారుల్లాహ్ మర్కజీయ రబ్వాలో పాకిస్తాన్‌లో నియమితులైనారు. 1960లో అన్సారుల్లాహ్ మాస పత్రిక ప్రారంభించినప్పుడు వీరిని మేనేజర్ మరియు పబ్లిషర్‌గా నియమించడం జరిగింది. 2004 వరకు వీరు ఎంతో బాధ్యతగా తమ విధులను నిర్వహించారు. పాకిస్తాన్‌లోని అన్సారుల్లాహ్ కార్యలయములో వీరికి ఆఫీస్ సుప్రింటెండెట్‌గా, నాయబ్ ఖాయిద్ ఉమూమి, సెక్రటరి బరాయే సదర్‌గా సేవలందించు భాగ్యమును కూడ పొందారు. 2003వ సం॥లో వీరిపై పత్రిక వలన వాజ్యము వేయబడెను. అనంతరం నా అనుమతితో వీరు లండన్‌కు వలస వచ్చిరి. వీరు లండన్‌కు వచ్చాక కూడ సుమారుగా 8 నుండి 9 సంవత్సరాల వరకు అన్సారుల్లాహ్‌లో సేవలందించు భాగ్యమును పొందదిరి. సంస్థ జాతీయ సభ్యుల ఫోరంలో వీరు ఒక సభ్యులు. వీరు వసియ్యత్ చేసి వుండిరి. మరణించే కంటే ముందు వీరు రబ్వా వెళ్ళిరి. అక్కడే వీరు మృత చెందిరి. వీరి వెనుక ఒక కుమార్తె, ఐదుగురు కుమారులతో పాటు అధిక సంఖ్యలో మనుమలున్నారు. అల్లాహ్ తఆలా వీరిని క్షమించి, కరుణించుగాక! వీరి సంతానము కూడ వీరి పుణ్యములను కొనసాగించుగాక! జమాఅత్, ఖిలాఫత్‌తో సంబంధము కలిగి వుందురు గాక!

మూడవ జనాజ గౌ॥ రాజా మస్‌వూద్ అహ్మద్ గారిది. వీరు రాజా ముహమ్మద్ నవాజ్ పిండ్‌దాద్ ఖాన్ కీ॥ శే॥ గారి కుమారులు. అక్టోబర్ 19వ తేదీన సుదీర్ఘ కాలము అనారోగ్యముతో బాధపడి 69 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انا لله وانا الیہ راجعون వారి తండ్రి వలన వారి కుటుంబంలో అహ్మదియ్యత్ వచ్చింది. రాజా ముహమ్మద్ అలీ గారు 1943 నుండి 1944 వరకు నాజిర్ బైతుల్ మాల్‌గా వ్యవహరించారు. వారితో పాటు వారి తండ్రిగారు కూడ సహాయం అందించేవారు. రాజా గారు వారిని జల్సా సాలానా ఖాదియాన్‌కు తీసుకెళ్ళారు. అక్కడ వారు బైఅత్ చేశారు. బైఅత్ చేయుటకు కూడ వారు ఎలాంటి పెద్ద పెద్ద నిదర్శనాలను ఆశించలేదు. అక్కడ జరిగిన ఘటణ ఈ విధముగా గలదు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) జల్సాలో ఉపన్యాసించు చుండిరి. ఆ సమయంలో ఒక అందమైన నవ యువకుడు మురికి బట్టలతో ఉన్నటు వంటి ఒక చంటి వాడిని ఎత్తుకొని వచ్చెను. ఆ బాలుని ముక్కు వెంట చీమిడి కారుచుండగా ఆ యువకుడు తన జేబులో నుండి రుమాలును తీసి అతని ముక్కును తూడిచెను. వెనుకాలే నిలబడి యుండెను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా తమ ఉపన్యాసంలో నిమగ్నమై పోయిరి. కాని కొంత సమయానికి ఆ బాలుడు ఏడ్వడం వలన వెనుకకు తిరిగి చూసి ఎవరి కుమారుడో తప్పిపోయాడు కావున, వారి తల్లిదండ్రులు వచ్చి బాలుడిని తీసుకెళ్ళమని ప్రకటణ చేసిరి. ఆ తరువాత నేను ఆ నవ యువకుడు ఎవరని తెలుసుకొనుటకు ప్రయత్నించగా వారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) పెద్ద కుమారుడు మిర్జా నాసిర్ అహ్మద్ గారు అని తెలిసింది. అప్పటికి వారు బహుశా ఖుద్దాముల్ అహ్మదియ్య సదర్‌గా బాధ్యతలు నిర్వహిస్తుండిరి. మరల వారిట్లనిరి. ఆ దృశ్యం నన్ను ఎంతగా ప్రభావితం చేసిందనగా, నేను మరేలాంటి ఆధారాల కోసం ప్రయత్నించ లేదు. నేను ఈ రోజు ఇక్కడ చూసిన దృశ్యాన్నే నిదర్శనంగా భావిస్తున్నానని ప్రకటించి బైఅత్ చేసిరి. కావున జల్సాలకు విచ్చేయు అనేకులు ఇలాంటి కొన్ని ఉదాహరణలను తిలకించి బైఅత్ చేసి జమాఅత్ పరంపరలో చేరుతారు.

మొత్తానికి రాజా గారు 1991 సం॥లో ఇంగ్గాండ్ వచ్చేసిరి. ఇక్కడ కేట్ ఫోర్ట్‌నకు మొదటి సదర్‌గా నియమితులైరి. తమ గృహాన్ని కూడ జమాఅత్ సెంటర్ కొరకు అంకితం చేసిరి. ఖాయిద్ ఉమూమి అన్సారుల్లాహ్, అడీష్నల్ సెక్రటరి వసాయాగా కూడ సేవలందించిరి. వసియ్యత్ వ్యవస్థను మెరగుపరచాలని నేను చెప్పినప్పుడు వీరు చాలా కష్టపడ్డారు. అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ వ్యవస్థను చాలా వరకు మెరుగుపర్చారు. ఖిలాఫత్ పట్ల చాలా ప్రగాఢ అభిమానముండెను. జమాఅత్ పదవిదారులను ఎక్కువగా గౌరవించేవారు. నమాజ్, తహజ్జుద్ కూడ క్రమం తప్పకుండా సలుపేవారు. చందాలు చాలా విశాల హృదయముతో చెల్లించేవారు. దాన ధర్మములు చేసేవారు. పేదల పెన్నిధిగా వుండిరి. అందరితో కలిసి మెలిసి వుండేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. వీరు నాతోపాటు ఒకే సబ్జెక్ట్ చదువకున్నను ఒకే కాలేజిలో కలిసి చుదువుకున్నాము. అలా మాకు పరిచయం ఏర్పడింది. కావున ఒక విధముగా ఒకే సంవత్సరానికి చేందిన కాలేజీ బ్యాచ్‌గా చెప్పుకోవచ్చును. కేవలం ఉర్దూ తరగతులలోనే కలసి కూర్చునే వారము, ఇతర సబ్జేక్ట్‌లో వేరు వేరు తరగతి గదులలో కూర్చునే వారము. ఆ సమయంలో కూడ వారిలో చాలా ప్రత్యేకతలు కనిపించేవి. తమ పనిలో నిమగ్నమై ఉండేవారు. ఎవరిని ఇబ్బందికి గురి చేసేవారు కాదు, ఎవరిని ఆట పట్టించేవారు కాదు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!.

అల్లాహ్ భక్ష్ సాదిఖ్ గారు రాబ్వాలో వకీలే తాలీమ్, రాజా గారిని గూర్చి వీరు ఈ విధముగా వ్రాస్తున్నారు. ఎంతో ధైర్య సహాసహాలు కల్గిన







వ్యక్తులు వారు, జిహలం నగరంలో చాలా పురాతన మస్జిద్ ఉండేది. పై కప్పు క్రిందికి ఉండేది. ఆ మస్జిద్‌లోని భాగాలు ఎత్తుపల్లాలుగా ఉండేవి. 1984 తరువాత చాలా కష్ట కాలం ఏర్పడింది. అప్పటి చట్టం ప్రకారం జమాఅత్‌కు మస్జిద్‌లను నిర్మించే అవకాశాలే లేకుండెను. మరమతులు కూడ చేయించే స్థితి లేకుండెను. కాని రాజా గారు ఎంతో ధైర్య సహాసలతో మస్జిద్ నిర్మాణ పనులన్నింటిని తమ బాధ్యతగా స్వీకరించిరి. ఎంతో వివేకంతో అమీర్ గారి సలహాలతో ఆ మస్జిద్ నిర్మాణంను పూర్తి చేయించిరి. రోడ్డు వైపు ఉన్న గోడలను ఏ మాత్రం కదలించకుండానే ప్రణాళిక ప్రకారం హాల్‌లో పిల్లరులను నిలబెట్టించెను. ఎంతో వివేకంతో దానిపై కప్పును వేయించిరి. ఈ క్రమంలో వారు కూడ చాలా వరకు త్యాగం చేశారు. ఆర్థిక పరంగా, సమయ పరంగా త్యాగాలు చేసిరి. ప్రజలలో కూడ చైతన్యం తీసుకవచ్చారు. అలా మస్జిద్‌కు ఒక నూతన రూపాన్నించారు. లెంటల్ వేసిన తరువాత గదుల గోడలను తొలిగించడం జరిగింది. ఫలితముగా అల్లాహ్ తాలా అనుగ్రహంతో పై మరియు క్రింది భాగాలలో రెండు పెద్ద పెద్ద ప్రాంగణాలు మస్జిద్‌లో గలవు.

భార్యతో పాటు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు వెనుక వున్నారు. అల్లాహ్ తఆలా వీరిని క్షమించి, కరుణించుగాక! వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

నాలుగవ జనాజ గౌ॥ సాలిహ అన్వర్ అబూ గారిది. కీ॥ శే॥ అన్వర్ అలీ అబూ సింధ్ గారి సతీమణి. వీరు అక్టోబర్ ఒకటవ తేదీన మృతి చెందారు. انا للہ وانا الیہ راجعون చాలా ధైర్యవంతురాలు, ఆరాధకురాలు, దైవ, ప్రజా హక్కులు చెల్లించు మహిళ. బాల్యము నుండే నమాజ్, ఉపవాసములను పాటించేవారు. చందాలు మొ॥ చెల్లించేవారు. ఖిలాఫత్‌తో స్వచ్ఛమైన సంబంధ ముండెను. వీరి తండ్రి గారు ఈరాన్‌లో పదవి విరమణ పొందిన తరువాత నవాబ్ షాకు వచ్చి నివాసం ఏర్పర్చుకున్నప్పుడు వారి తండ్రిగారు ఇచ్చే చేతి ఖర్చుల నుండి వీరు చందా చెల్లించేవారు. ఒకసారి కేంద్రియా లజ్నా పదవి దారులు నవాబ్ షా ఇజ్తిమాకు వెళ్ళగా అక్కడ ఉన్నటువంటి లజ్నా సభ్యురాల్లతో నవాబ్ షా జమాఅత్ మొత్తంలో అందరి కన్న ఎక్కువ చందా ఈ బాలిక చెల్లిస్తుందని ప్రకటించారు. ఈ విషయం వీరి వివాహంనకు పూర్వపు ఘటణ. వీరి కుమార్తె తాహిర్ మొ'మిన్ ఇట్లనిరి. వివాహము తర్వాత అల్లాహ్ తఆలా వారిని ఎన్ని శుభములతో కరుణించేనో అంతే వారికి విశాల హృదయము ప్రసాదించెను. పేదలకు అతిగా సహాయము చేసేవారు, అతి నిరాడంబరత, వినయముతో వుండేవారు. ప్రతి చందా పిలుపులో పాల్గొనేవారు. అందరి కన్న ఎక్కువగా చందా వాగ్దానాలు వ్రాయించేవారు, చెల్లించేవారు. చాలా కాలం వరకు లాడ్కా జిల్లా సదర్ లజ్నాగా సేవలందించారు. వారు పర్యటించిన ప్రతి సారి చందాల కోసం ప్రోత్సహించేవారు. ఫలితముగా చందాలు అధికముగా ప్రోగు అయ్యేవి. ఎందుకనగా వారి ఆదర్శవంతులుగా ఉన్నారు. ఎంతో ధైర్యవంతురాలు, పౌరుషం గలవారు. సింద్ ప్రాంతాములో వీరి వివాహం జరిగినప్పుడు వీరు అక్కడి దురాచారాలకు, చెడు సాంప్రదాయాలకు తనకు తాను ఉంటూ ఒక ఆదర్శవంతమైన జీవితాన్ని జీవించారు. ప్రతి ఒక్కరితో అనుబంధమును పెంచుకున్నారు, మనస్పూర్తిగా వారిని దగ్గరికి తీసుకున్నారు, బంధుత్వాలను ఎంత చక్కగా నిలదొక్కుకున్నారు. మరల వారి కుమార్తే ఇలా వ్రాసారు. నేడు కూడ లజ్నా సభ్యురాల్లు ఆయా ప్రాంతాలలో పర్యటించినప్పుడు వారిని తప్పకుండా గుర్తు చేసుకునేవారు. మాకు ఎదురైన ప్రతి విషయమును మేము వారికి తెలుపేవారము. మొదట వారు మాకు నమాజ్ చదవమని, దుఆ చేయమని చెప్పేవారు. అనంతరం వారు స్వయముగా మా కొరకు చాలా దుఆ చేసేవారు. అల్లాహ్ తఆలా వారి పిల్లలలో కూడ వినయము, విశ్వసనీయత కలిగించుగాక! అల్లాహ్ తఆలా వీరిని క్షమించి, కరుణించుగాక! పిల్లలు కూడ జమాఅత్, ఖిలాఫత్‌తో సంబంధము కలిగివుందురు గాక! వారు చేసినట్లే త్యాగములు చేయుదురు గాక! అల్లాహ్ తఆలా వారి దుఆలను వారి పల్లల కొరకు ఆమోదించుగాక! వారికి ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలున్నారు.

నమాజ్‌ల తరువాత నేను వీరందరి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను.

★ ★ ★

దైవ ప్రసన్నతను ఆశించు ఓ భక్తులారా! శ్రద్ధగా ఆలకించుము. నమ్మకము వంటి మరొక సాధనం లేదు. నమ్మకము మాత్రమే పాపముల నుండి విముక్తిని కల్గించును. నమ్మకము మాత్రమే సత్కార్యములు చేయుటకు శక్తిని కల్గించును. నమ్మకమే దేవుని ప్రియమైన దాసుల్ని చేస్తుంది. మీరు నమ్మకము లేకుండానే పాపముల నుండి విముక్తి పొందగలరా?. నమ్మకము లేకుండానే మీరు మీ మనోవాంచల ఉద్రేకతల నుండి నిలువగలరా?, నమ్మకము లేకుండానే మీరు మనశ్శాంతిని పొందగలరా?, నమ్మకము లేకుండానే మీలో స్వచ్ఛమైన మార్పును మీరు సృష్టించుకోగలరా?, నమ్మకము లేకుండానే మీరు నిజమైన ఆనందమును పొందగలరా?........అందుకే నమ్మకము లేకుండానే మీరు అంధాకారమైన జీవితము నుండి బయటకు రాలేరని, అదే విధముగా పరిశుద్ధ ఆత్మ మీకు లభించదనే విషయమును జ్ఞప్తియందుంచుకొనుము. నమ్మకమును కల్గిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే దేవున్ని వీక్షించెదరు. అనుమానాలు, అపోహాలను వీడిన వారే అదృష్టవంతులు, ఎందుకనగా వారే పాపముల నుండి విముక్తి పొందెదరు. తదుపరి పాపముల నుండి మీరు విముక్తి పొందుటకై మీలో నమ్మకమనే సంపధను పొందిన మీరు కూడ అదృష్టవంతులు. పాపము, నమ్మకము రెండు ఏకము కాలేవు. అత్యంత విషముగల పామును చూస్తూనే అది ఉన్నటువంటి పుట్టలో మీరు చేయి పెట్టగలరా?, అగ్ని గోళంతో నిండిన రాళ్ళ వర్షం కురుస్తున్న చోట లేదా పిడుగులు పడుచున్న చోట లేదా రక్తంను చిందించూ సింహం వేటాడు ప్రదేశములో లేదా మానవ సంతానాన్ని నాశనం చేయు ప్లేగ్ వ్యాధి వంటి అంటువ్యాధులు ప్రభలు ప్రదేశములో నీవు నిలువగలవా?. ఒకవేళ నీకు ఆ పాముపై, పిడుగుపై, ప్లేగ్ వ్యాధిపై, సింహంపై ఉన్నట్లుగా దేవునిపై నమ్మకమే ఉన్నచో వాటికి భిన్నముగా నడుచుకుంటూ, దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శిస్తూ మీరు అతని శిక్షకు గురి కావడం అనేది జరుగదు. లేదా స్వచ్ఛత, అభిమానంలో మీరు అతనితో అనుబంధమును తెంచుకోలేరు.

సన్మార్గామును అవలంభించుతూ, సత్కార్యములను ఆచరించుటకు ఆహ్వానితులైన ఓ ప్రజలారా! మీ హృదయంలో నమ్మకము ఏర్పడినప్పుడే మీరు పాపము మరియు దుష్టత్వపు మచ్చల నుండి పరిశుద్ధింపబడి దేవుని పట్ల ఆకర్షితులగుదురును విషయమును గుర్తుంచుకొనుము. మాలో నమ్మకము గలదని బహుశా మీరు ప్రకటించుకోవచ్చును. అలా అయినచో మీకు భ్రమ కల్గినదని గ్రహించగలరు. మీకు నమ్మకమే కలుగలేదు. ఎందుకనగా దాని రుగ్మతలను మీరు ఇంత వరకు రుచి చూడలేదు. అందుకు గల కారణం నేటికి మీరు పాపములను వీడలేదు, మీరు వేయవలసిన ముందడుగు ఇంత వరకు వేయలేదు, మీరు భయపడవలసిన విధముగా భయపడడం లేదు. కావున మీరే ఒకసారి ఆలోచించండి, ఒక పుట్టలో పాము ఉన్నదని తెలిసిన వ్యక్తి ఆ పుట్టలో ఏనాడైన తన చేయిని పెట్టగలడా?, తాను ఆరాగించే భోజనంలో విషం ఉన్నదని తెలిసిన వ్యక్తి ఏనాడైన ఆ భోజనంను భుజించగలడా?, ఒక గుహలో సింహము ఉన్నదని తెలసి కూడ ఒక వ్యక్తి అజాగ్రతగా, అవివేకిగా ఏ విధముగా ఆ గుహ వైపు అడుగులు వేయగలడు?.

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు : SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

# జుమా ప్రసంగము

బద్రి అనుచరుల ప్రస్తావనలో భాగంగా నేడు నేను హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ లేదా మిఖ్దాద్ బిన్ అమర్ గురించి ప్రస్తావింతును. వారి అసలు పేరు అయిన మిఖ్దాద్ బిన్ అమరు. హజ్రత్ మిఖ్దాద్ తండ్రి పేరు అమర్ బిన్ సాలబ. వీరు బని బహెరా తెగకు చెందినవారు. అయినా కూడ మిఖ్దాద్‌ను అస్వద్ బిన్ యఘూస్‌నకు జత కలుపుతారు. ఎందుకనగా అతడు వీరిని బాల్యములోనే దత్తత తీసుకొనెను. కావున వీరు మిఖ్దాద్ బిన్ అస్వద్ అనే నామముతో ప్రసిద్ధి చెందిరి.

వీరు ఇస్లాంను స్వీకరించిన విధానంను గూర్చి నేను గతంలో హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) ప్రస్తావనలో తెలియజేశాను. హజ్రత్ మిఖ్దాద్ (రజి) మదీనా వైపు ప్రస్తానం చేసిన విషయంలో ఈ విధముగా గలదు. ఏబిసీనియా వైపు వలసపోయిన ముస్లిములలో హజ్రత్ మిఖ్దాద్ కూడ పాల్గొనిరి. కొంత కాలము తర్వాత మక్కా తిరిగి వచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వలసపోయినప్పుడు హజ్రత్ మిఖ్దాద్ వలస పోలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ నాయకత్వముతో ఒక సైన్యమును పంపినప్పటి వరకు వారు మక్కాలోనే వుండిరి.

నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్యారాధులకు వ్యతిరేకముగా దుఆ చేయుచున్నప్పుడు మిఖ్దాద్ (రజి) హుజూర్ (స) వద్దకు చేరుకొన్ని ఇట్లు విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మూసా (అ) సమాజీకులు అన్నట్లుగా మేము అలా ఎన్నడు అనము. అనగా నీవు నీ దేవుడు వెళ్ళి వారితో యుద్ధం చేయండి అని పలుకము. మేము మీ కుడివైపు మీ ఎడమ వైపు, మీ ముందు మీ వెనుకాల తప్పకుండా పోరాడుదుము. అని విన్నవించుకొనిరి.

హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమరు కంది బనూ జుహైర్ తెగకు మిత్ర పక్షకులుగా ఉండేవారు. వారు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బదర్ యుద్ధములో పాల్గొన్నారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మిఖ్దాద్ (రజి) కు సంవత్సరానికి 15 వస్‌కుల సంపదను ఖైబర్ సంపద నుండి ఇచ్చేవారు. సుమారు అది 200 కింటాలకు పైబడి యుండును. వాటిని మేము ముఅవియా బిన్ అబుసుఫ్యాన్ కు ఒక లక్ష దర్హమ్‌నకు విక్రయించాము.

ఓ అబూ మాబద్! అల్లాహ్ తఆలా దాని దుష్టత్వము నుండి రక్షించితే తప్ప నాయకత్వము ఇటులనే యుండును. మిఖ్దాద్ ఇట్లు వేడుకొనిరి. నిస్సందేహంగా! మిమ్ములను సత్యముతో పంపిన ఉనికి ప్రమాణముగా నేను ఇద్దరు వ్యక్తులకు కూడ నాయకత్వము వహించుటను ఇష్ట పడను.

హజ్రత్ మిఖ్దాద్ మా వద్దకు వచ్చి, ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! కుట్రల నుండి తప్పించబడిన వ్యక్తి అదృష్టవంతుడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినట్లు నేను విన్నాను. కాని ఆపదలు వచ్చినచో సహనము పాటించవలెనని వారు సల్లల్లాహు అలైహి వసల్లం హితబోధ చేసిరి.

ఇస్లాం వాస్తవికతను అర్థము చేసుకొను అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కలిగించుగాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో యుండు హక్కు చెల్లించుటకు అనుగ్రహించుగాక! తమలో దైవభీతి కలిగించుకొనుటకు అనుగ్రహించుగాక!

సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 22 నవంబర్ 2019 ( 22 నభువ్వత్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

బద్రి అనుచరుల ప్రస్తావనలో భాగంగా నేడు నేను హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ లేదా మిఖ్దాద్ బిన్ అమర్ గురించి ప్రస్తావింతును. వారి అసలు పేరు అయిన మిఖ్దాద్ బిన్ అమరు. హజ్రత్ మిఖ్దాద్ తండ్రి పేరు అమర్ బిన్ సాలబ. వీరు బని బహెరా తెగకు చెందినవారు. అయినా కూడ మిఖ్దాద్‌ను అస్వద్ బిన్ యఘూస్‌నకు జత కలుపుతారు. ఎందుకనగా అతడు వీరిని బాల్యములోనే దత్తత తీసుకొనెను. కావున వీరు మిఖ్దాద్ బిన్ అస్వద్ అనే నామముతో ప్రసిద్ధి చెందిరి. ( సునన్ తిర్మిజి, కితాబు జ్జహాబ్, మా జాఅ ఫి కరాహియతిల్ మదిహాతి, వల్ మద్దహాన హదీస్ 2393)(ఇబ్నే హష్షామ్ పుట 151, బాబ్ జికర్ హిజ్రతుల్ ఊలా ఇలా అర్జ్ అల్ హబ్షతు. ప్రచురణ దారుల్ ఇబ్నే హజమ్, 2009)

హజ్రత్ మిఖ్దాద్ (రజి) తండ్రి బహేరా తెగకు చెందిన వారు. వీరు సిరియాకు చెందిన ఖుజాఅ శాఖకు చెందినవారు. మూర్ఖత్వపు కాలంలో వీరి తండ్రిగారైన అమరు చేతిలో ఒకరు హతులైయ్యారు. అందు వలన వారు అక్కడి నుండి పారిపోయి హజర్ మౌతుకు చేరుకొనిరి. ఈ ప్రాంతం అదన్‌కు తూర్పు దిశలో సముద్రపు అంచున ఉంటుంది. అక్కడికి చేరుకొని వీరు కిందా తెగకు మిత్రపక్షకులుగా జీవించసాగిరి. ఈ కారణం వలన వారు కిందీలు అని కూడ పిలువబడేవారు. అక్కడి ఒక మహిళతో అమరు వివాహం చేసుకొనెను. వారి ద్వారా హజ్రత్‌మిఖ్దాద్ (రజి) జన్మించిరి. హజ్రత్ మిఖ్దాద్ (రజి) పెరిగి పెద్దవాడైన తరువాత అబూ షిమర్ బిన్ హజర్‌తో ఏదో విషయంలో తగాద ఏర్పడింది. ఫలితముగా వీరు షిమర్ కాలును తన ఖడ్గముతో నరికి వేసిరి. అలా వీరు మక్కాకు పారిపోయి వచ్చి అస్వద్ బిన్ అబ్ది యఘూస్ మిత్ర పక్షకులుగా మారెను. హజ్రత్ మిఖ్దాద్ (రజి) తన తండ్రికి లేఖ వ్రాయడం వలన వారు కూడ మక్కాకు వచ్చి స్థిరపడిపోయిరి. అస్వద్ మిఖ్దాద్ (రజి)ను తన దత్త పుత్రుడుగా ప్రకటించుకొనెను. అందు వలనే వారిని మిఖ్దాద్ బిన్ అస్వద్ అని పిలిచేవారు. ఈ పేరుతోనే వారు ప్రసిద్ధి చెందినారు. కాని ادعوهم لآبائهم (అల్‌అహ్‌జాబ్:6) దత్తత తీసు కున్నను, పెంచుకున్నను పిల్లలను నిజమైన తండ్రుల పేరుతో పిలవలెనని అల్లాహ్ తఆలా ఆదేశమిచ్చెను. తద్వారా మిఖ్దాద్ (రజి)కు అబూ మఅబద్, అబూ అస్వద్, అబూ ఉమర్, అబూ సయీద్ అనే నామములతో పిలిచేవారు.

ఒకసారి హజ్రత్ మిఖ్దాద్ (రజి) మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) ఇరువురు కూర్చొని యున్నారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ గారు మిఖ్దాద్ (రజి) గారితో మీరు వివాహం ఎందుకు చేసు కోవడం లేదని ప్రశ్నించిరి. అందుకు మిఖ్దాద్ (రజి) మీరే ఇలా ప్రశ్నించుచున్నచో మీ కుమార్తెతోనే నా వివాహం జరిపించ వచ్చును కదా? అని సలహానిచ్చిరి. అందుకు అబ్దుర్రహ్మాన్ (రజి) కోపోద్రిక్తుడై వారిని మందలించిరి. హజ్రత్ మిఖ్దాద్ (రజి) నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నదిలో ఈ విషయమై పిర్యాదు చేయగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను నీ వివాహం జరిపించెదను అని చెప్పిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పిన్నాన్న అయినా జుబైర్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ గారి కుమార్తె

జిబఅత్‌తో వివాహం జరిపించిరి. (షరహ్ జర్కాని, సంపుటి 5, పుట 213, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996), (ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 311, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ) (ఇబ్నే హష్షామ్‌పుట 151, బాబ్ జికర్ హిజ్రతుల్ ఊలలా,, ఇలా అర్జిల్ హబ్షా, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ 2009)( అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 85, మిఖ్దాద్ బిన్ అమరు, ప్రచురణ దారుల్ అహయా ఉత్తరాసుల్ అరబి బెహ్‌రూత్ లిబ్నాన్, 1996), (అల్ ఉ సాబ ఫిత్తమీజి స్సహాబ సంపుటి 6, పుట 160, అల్ మిఖ్దాద్ బిన్ అస్వద్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2005)

హజ్రత్ జుబైర్ (రజి) మరియు ఆతిక బిన్త్ అబి వహబ్‌ల ముద్దుల కుమార్తె హజ్రత్ జుబాఅత్. వీరి వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ మిఖ్దాద్‌తో జరిపించిరి. ఫలితముగా వీరికి ఇద్దరు పిల్లలు జన్మించిరి. కరీమా, అబ్దుల్లాహ్. అబ్దుల్లాహ్ జమల్ యుద్ధములో హజ్రత్ ఆయిషా తరపున యుద్ధము చేస్తూ అమరులైరి. హజ్రత్ జబాఅకు ఖైబర్ నుండి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 40 వసఖ్ ఖర్జూరములు అందించిరి. ( అత్తబుఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 8, పుట 38, ఫిన్నిసా జికర్, బనాతు అమూమతు రసూలుల్లాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లబ్నాన్, 1990).

అనగా సుమారు ఆరు వందల కిలో గ్రాములు.

(లుఘతుల్ హదీస్ సంపుటి 4, పుట 207, మఅబుద్ బిన్ మిఖ్దాద్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2005)

హజ్రత్ మిఖ్దాద్ కుమార్తె కరీమా వారి ముఖ కవలికలను ఇట్లు తెలిపిరి. వారి ఎత్తు పొడుగు, గోదుమ రంగు, పెద్ద కడుపు, తలలో ఒత్తుగా వెంట్రుకలుండెను. గడ్డానికి గోరింటాకు రంగు పెట్టుకునేవారు. దాని వలన వారు చాలా అందంగా కనిపించేవారు. గడ్డము చాలా పెద్దగా గాని లేక చాలా చిన్నగా గాని లేకెండును. కండ్లు నల్లగా వుండేవి. కంటి రెప్పలు సన్నగా పొడుగ్గా వుండేవి. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 87, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి, బెహ్‌రూత్ లిబ్నాన్ 1996)

హజ్రత్ మిఖ్దాద్ (రజి) ఇస్లాంను స్వీకరించు విధానంను గూర్చి ఇట్లు గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మక్కాలో ఆరంభములోనే ఇస్లాంను స్వీకరించిన మొదటి ఏడుగురు వ్యక్తులలో ఒకరు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 5, పుట 243, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, లిబ్నాన్ 2008)

వీరు ఇస్లాంను స్వీకరించిన విధానంను గూర్చి నేను గతంలో హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ (రజి) ప్రస్తావనలో తెలియజేశాను. హజ్రత్ మిఖ్దాద్ (రజి) మదీనా వైపు ప్రస్తానం చేసిన విషయంలో ఈ విధముగా గలదు. ఏబిసీనియా వైపు వలసపోయిన ముస్లిములలో హజ్రత్ మిఖ్దాద్ కూడ పాల్గొనిరి. కొంత కాలము తర్వాత మక్కా తిరిగి వచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వలసపోయినప్పుడు హజ్రత్ మిఖ్దాద్ వలస పోలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉబైదహ్ బిన్ హారిస్ నాయకత్వముతో ఒక సైన్యమును పంపినప్పటి వరకు వారు మక్కాలోనే వుండిరి. హజ్రత్ మిఖ్దాద్ (రజి) మరియు హజ్రత్ ఉత్బా బిన్ గజ్వాన్ (రజి)లు సమయం చూసుకొని ముసల్మానులలో కలిసి పోవాలని నిశ్చయించుకొని అక్రమా బిన్ అబూ జహల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన సైన్యంలో చేరి వచ్చిరి. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 5, పుట 242, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, లిబ్నాన్ 2008).

ఈ ఘటనకు చెందిన వివరాలను కూడ పూర్తిగా వివరించడం జరిగింది. కాని ఇక్కడి సమయానుకూలతతో సంక్షిప్తముగా మీ ముందు ప్రస్తావించెదను. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఎం.ఏ గారు సీరత్ ఖాతమున్నబీయ్యాన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు.

"వద్దాన్ యుద్ధము నుండి తిరిగి వచ్చినప్పుడు రబీవుల్ అవ్వల్ నెల ఆరంభములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమీప బంధువు ఉబైద్ బనిల్ హారిస్ మత్లబీ నాయకత్వములో 60 మంది ముహాజిర్ సైనికులతో కూడిన ఒక బృందమును మక్కా వైపు పంపిరి. ఈ బృంద ఉద్దేశం కూడ మక్కా ఖురైషీల దాడులను నివారించుటయే. వారి దాడులు చేయకుండా చూసుకోవడం. ఉబైద్ బనిల్ హారిస్ తమ అనుచరులతో కలిసి ప్రయాణిస్తు సనియ్యతుల్ మిర్రహ్ వరకు చేరినప్పుడు రెండు వందల మందితో కూడిన ఖురైష్ సైనికులు ఆయుధములు ధరించి ఇక్రమ బిన్ అబూజహల్ నాయకత్వములో అక్కడ గుడారము వేసుకొని వున్నట్లు అకస్మాత్తుగా చూసిరి. ఇరువురు ఎదురెదురుగా తారసపడిరి. కొంత సమయం వరకు బాణములతో పోరాటం చేసిరి. కాని ముస్లిముల వెనుక వారికి మరింత సైన్య బలము దాగి వుండవచ్చుననే భయముతో అన్యారాధకుల సైన్యము ఎదురించక వెను దిరిగి పోయెను. ముస్లిములు వారిని వెంబడించలేదు. ఈ సమయమున అన్యారాధకులలోని ఇద్దరు వ్యక్తులు మిఖ్దాద్ బిన్ అమర్, ఉత్బ బిన్ ఘజ్వాన్ స్వయముగా ఇక్రమ బిన్ అబూజహల్ సైన్యము నుండి విడిపోయి ముస్లిములలో కలిసిపోయిరి. అవకాశము దొరికినప్పుడు ముస్లిములలో కలిసిపోవాలనే ఉద్దేశముతోనే వారు బయలు దేరిరి, ఎందుకనగా వారు అంతకు ముందే మనసులో ముస్లిములైరని వ్రాసి వున్నది. కావున వారు శక్తి హీనులు కావడం వలన ఖురైష్‌లకు భయపడుచూ వారు ప్రస్థానం చేయలేక పోయారు. బహుశా ఈ ఘటనయే ఖురేష్‌లలో భయాందోళనలను పుట్టించి ఉండవచ్చును. పైగా వారు దీనిని చెడు సూచకముగా భావించి వెనుదిరిగి పారిపోవుటకు కారణమై ఉండవచ్చును. ఖురైష్‌ల ఈ సైన్యాన్ని వ్యాపార బృందమని ఏ చరిత్ర పుస్తకాలలో కూడ వ్రాయలేదు. పైగా ఈ బృందంను గూర్చి ఇబ్నే ఇస్‌హాఖ్ జమ్‌ఉన్‌అజీమ్ అనే పదాలను వ్రాయడం జరిగింది. (అనగా ఒక శక్తివంతమైన సైన్యం.) ఒక ప్రత్యేక ఉద్దేశంతోనే మదీనా వైపుకు వచ్చారు. కాని వారు సదుద్దేశంతో వచ్చారని మాత్రం ఎవరు ఖచ్చితముగా చెప్పలేకుండిరి. దైవానుగ్రహం వలన ముసల్మానులు అప్రమత్తముగా ఉండడం వలన మరియు వారిలో నుండి కొందరు వ్యక్తులు వచ్చి ముసల్మానులతో కలిసి పోవడం వలన వారికి ధైర్యం చాలలేదు. అందుకే వెనుదిరిగి పారిపోయారు. అనుచరుల ఈ బృందం ఇలా బయటికి రావడం వలన ఇస్లాంను స్వీకరించిన కొన్ని ఆత్మలు ఖురైష్‌ల దౌర్జన్యం నుండి మోక్షమును పొందాయి. (సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 328-329)

మదీనాకు వలస వచ్చినప్పుడు హజ్రత్ ఉమ్మె కుల్సూమ్ గృహములో హజ్రత్ మిఖ్దాద్ నివాసముండిరి. హజ్రత్ మిఖ్దాద్, హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్‌ను పరస్పరం సోదరులుగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ తెగ అయిన ఖజ్రజ్‌లోని ఒక శాఖ బనూ హదీలా వీధిలో హజ్రత్ మిఖ్దాద్‌కు నివాస స్థలము కేటాయించిరి. హజ్రత్ ఉబై బిన్ కఅబ్ (రజి) వారిని తమ వీధిలో నివాసముండుటకు ఆహ్వానించిరి. ( అత్తబుకాఉతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 86, దారుల్ అహయా అత్తరాసుల్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1996).

హదీస్‌లలో రాత్రివేళ మేక పాలు త్రాగు విషయంను గూర్చి ఒక కథనము గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం పాలు పట్టేవారిలో హజ్రత్ మిఖ్దాద్ (రజి) కూడ ఉన్నారు. ఆ పాలను ఒక అనుచరుడు మాత్రమే త్రాగినట్లు గలదు.

హజ్రత్ మిఖ్దాద్ (రజి) స్వయముగా ఈ విధముగా ఉల్లేఖించిరి. నేను నా ఇరువురు మిత్రులు ప్రస్థానం చేసి మదీనా చేరుకున్నాము. మేము చేయు కష్టం వలన మా కన్నులు, మా చెవులు చూపును, వినికిడి శక్తిని కోల్పోయినవి. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో కలిసిపోవాలని ఎంత ప్రయత్నించినను ఎవరు కూడ మమ్ము తమ మిత్రులుగా స్వీకరించలేక పోయిరి. ఫలితముగా మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకోగా హుజూర్ (స) మమ్ము తమ గృహమునకు తీసుకవెళ్ళిరి. అక్కడ మూడు మేకలు ఉండేవి. ఆ మేకల పాలను మనందరి కోసం పిండమని నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. వారు ఇలా తెల్పిరి. మేము ప్రతి రోజు ఆ మేకల పాలను పిండేవారము, మా మా భాగంలో వచ్చే పాలను మేము త్రాగి మిగిలిన భాగం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు బద్రపరిచే వారము. మరల వారిట్లనిరి. రాత్రివేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చి పడుకున్న వారికి వినపడనంత మెల్లగా అస్సలాము అలైకుం అని తెలిపెరు. ఆ తరువాత మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ సల్పేవారు. ఆ తరువాత తమ భాగం పాలను త్రాగేవారు. మరల ఇట్లనిరి. ఒకరాత్రి నేను నా భాగం పాలను త్రాగిన తరువాత నా వద్దకు దెయ్యం వచ్చింది. అనగా చెడు ఆలోచన మనస్సులో తట్టింది. ఆ దెయ్యం నాతో ఇట్లనింది. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌ల వద్దకు

వెళ్ళి వస్తుంటారు. అన్సార్‌లు హుజూర్ (స)కు బహుమానంలు ఇస్తుంటారు. అలాంటప్పుడు హుజూర్ (స) కు వారి భాగం పాలను వారి కోసం బద్రపరచ వలసిన అవసరం ఎందుకు?. వారి పాలను కూడ త్రాగితే ఏమి అవుతుంది? అనే ఆలోచన రావడంతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం వేరుగా బద్రపర్చిన భాగాన్ని తీసుకొని నేను త్రాగాను. ఆ పాలు నా కడుపులోకి వెళ్ళాకా, అరబ్‌లు సంభాషించే విధానమే అద్భుతముగా ఉంటుంది. నా కడుపులోకి చేరుకోగానే నేను తప్పు చేశాననే ఆలోచనల కల్గింది. ఇప్పుడు ఏమి చేయగలము?. వాటిని బయటికి తీయలేము. అప్పుడు దెయ్యం మరల నన్ను హేళన చేయసాగింది. నీవు ఎంత పని చేశావు?. నీవు నాశనమవుదువు గాకా!, నీవు ముహమ్మద్ (స) భాగపు పాలను ఎందుకు త్రాగినావు ?, వారు (స) వచ్చేదరు, వారి భాగం వారికి లేకున్నచో వారు నీపై కోపంను ప్రదర్శించెదరు, నిన్ను శపించెదరు, ఫలితముగా నీవు నాశనమవుతావు. నీ ఇహ పరలోకాలు నాశన మవుతాయి అని భయపెట్టసాగింది. దెయ్యం ఎందుకు హేళన చేసింది?. హజ్రత్ మిఖ్దాద్ (రజి) ఈ పదాన్ని ఎందుకు ఉచ్చరించారు?. ఎందుకనగా దెయ్యం వారి హృదయంలో చెడు ఆలోచనలను కల్పించింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిన్ను శపించును అని భయపెట్టినది. కాని వాస్తవానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సకల లోకాల కరుణామయులు. ఇంత చిన్న విషయానికే హుజూర్ (స) ఎందుకు శపించెదరు?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శపించెదరు అనే ఆలోచన కూడ దెయ్యపు ఆలోచనయే. మొత్తానికి హజ్రత్ మిఖ్దాద్ (రజి) ఇట్లనిరి. ఒకవేళ శపించినచో నేను నాశనమవుతాను. నా ఇహపరలోకాలు నాశనమవుతాయి అనే భయం కల్గింది. మరల వారిట్లనిరి. నా వద్ద ఒక దుప్పటి గలదు. దానిని తలపై వేసుకున్నచో నా కాళ్ళు బయటికి వచ్చేవి. కాళ్ళపై కప్పుకున్నచో నా తల కనిపించేది. ఫలితముగా నాకు నిద్ర పట్టేది కాదు. నా ఇరువురు మిత్రులు నిద్రపోయారు. నేను చేసిన పనిని వారు చేయలేదు. అనగా వారు నేను త్రాగినట్లుగా హుజూర్ (స) కోసం బద్రపర్చిన పాలను త్రాగలేదు. మొత్తానికి నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిరి, మెల్లిగా అస్సలాము అలైకుం అని తెల్పిరి. ఆ తరువాత మస్జిద్‌కు వెళ్ళి నఫిల్ నమాజ్ సల్పిరి. ఆ తరువాత పాలు త్రాగడం కోసం తమ గ్లాసు వద్దకు వచ్చిరి. ఆ గ్లాసుపై మూతను తీసి చూడగా అందులో ఒక్క చుక్క కూడ పాలు లేవు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాశం వైపు తల ఎత్తి చూసిరి. హజ్రత్ మిఖ్దాద్ (రజి) ఇట్లనిరి. నేను మేలుకువతోనే ఉన్నాను. అన్నింటిని చూస్తున్నాను. ఇక హుజూర్ (స) నన్ను శపించునని భయభ్రాంతులకు గురి అయ్యాను. వారు (స) శపించినచో నేను నాశనమైపోతాను అని ఆలోచించ సాగితిని. కాని హుజూర్ (స) అల్లాహ్ తాలాతో అల్లాహుమ్మ అత్‌ఇమ్ మన్ అత్‌అమని వ అస్‌ఖి మన్ అస్ఖాని అని దుఆ చేసిరి. అనగా ఓ అల్లాహ్! నాకు తినిపించువారికి నీవు తినిపించుము, నాకు త్రాగించువారికి నీవు త్రాగించుము అని అర్ధం. ఈ దుఆ విన్న తరువాత నేను నా దుప్పటిని తీసుకొని నడుముకు గట్టిగా కట్టుకున్నాను. నేను మొదటి నుండే మెలుకువగా ఉన్నాను. కావున ఒక పదునైన కత్తిని తీసుకొని బయటికి వెళ్ళాను. అక్కడ ఉన్న మేకలలో ఒక బలిష్టమైన మేకను కోసి ఆ మాంసంను వండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకలి తీర్చాలని భావించాను. కాని నేను అక్కడికి చేరుకోగానే వాటి పొదుగులలో పాలు నిండుగా ఉన్నాయి. ఆ మూడు మేకల పొదుగులు పాలతో నిండుగా ఉన్నాయి. వెంటనే నేను హుజూర్ (స) గృహము నుండి ఒక పాత్రను తీసుకవచ్చాను. ఆ పాత్ర నిండా పాలు పిండుదునని ఎవరు ఊహించలేక పోయిరి. మొత్తానికి నేను పాలు పిండగా ఆ పాత్ర అంచుల వరకు వచ్చాయి. పాత్ర మొత్తం పాలతో నిండిపోయింది. ఆ పాత్రను తీసుకొని నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాను. ఆ నిండుపాత్రను చూసిన తరువాత మీరు ఈ రోజు మీ భాగపు పాలను త్రాగలేదా? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! మీరు ఇలా అడుగకండి. ముందుగా ఈ పాలు త్రాగండి అని సమాధానమిచ్చాను. అందుకు హుజూర్ (స) పాలు త్రాగి నాకు ఆ పాత్రను అందించిరి. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! మరి కొన్ని పాలను త్రాగండి అని విన్నవించుకుంటిని. అందుకు హుజూర్ (స) మరల కొన్ని పాలనుత్రాగి ఆ పాల పాత్రను నాకు అందించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కడుపు నిండా పాలు త్రాగినారని నేను గుర్తించిన తరువాత, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ భాగపు పాలు త్రాగినారని గ్రహించిన తరువాత నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల పొందినాను అనే ఆలోచనలు నాలో కలిగాయి. ఓ అల్లాహ్! నాకు త్రాగించినవారికి నీవు త్రాగించుము, నాకు తినిపించిన వారికి నీవు తినిపించుము అనియే కాదా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేశారు. నేను హుజూర్ (స) పాలు కూడ త్రాగించాను, దుఆ కూడ పొందాను. అని నేను నాలో గట్టి గట్టిగా నవ్వుకోసాగాను. అలా నవ్వుతూ నవ్వుతూ నేలపైపడిపోయాను. ఆ నవ్వును ఆపుకోలేక క్రిందపడి బొర్లసాగాను. నేను అలా క్రిందపడి నవ్వుచుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూసి ఓ మిఖ్దాద్! ఏమిటి ఆ చిలిపి పనులు?. నీవు ఏదో చిలిపి పని చేసినట్లు ఉన్నావు అని నాకు అనిపిస్తుంది అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను అడిగిరి. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఈ రోజు నేను ఈ విధముగా వ్యవహరించాను. అని జరిగిన విషయాన్ని పూసగ్రుచ్చినట్లు వివరించాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇది దేవుని నుండి కరుణగా లభించినదని, ఈ విషయం నీవు నాకు ఎందుకు ముందుగా చెప్పలేదు? ఈ విషయం తెలిసినచో మన మిగిలిన ఇద్దరు మిత్రులను కూడ నిద్రలేపే వారము కదా? వారు కూడ ఆ పాలను త్రాగేవారు కదా, ఆ కరుణ నుండి వారు కూడ శుభమును పొందేవారు కదా? అని తెల్పిరి. అందుకు నేను హుజూర్ (స)తో మిమ్ము సత్యముతో పంపిన వానిపై ప్రమాణం! మీరు ఆ కరుణ నుండి శుభము పొందిన తరువాత, నేను ఆ కరుణ నుండి శుభమును పొందిన తరువాత మరెవరు ఆ కరుణ నుండి శుభములు పొందెదరు అని ఇతరుల గురించి నేను అంతగా ఆలోచించను, నాకు కేవలం నా గురించిన బాధయే ఉండేది. ఎందుకనగా తప్పిదం నేనే కదా చేసింది అని సమాధానమిచ్చాను. (సహీ ముస్లిం కితాబుల్ అష్రబ, బాబ్ ఇక్రాము జైఫ్ వ ఫజల్ ఇహ్‌సారు హదీస్ 2055)

హజ్రత్ మిఖ్దాద్ బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విల్లుకారులలో ఒకరిగా హజ్రత్ మిఖ్దాద్ పరిగణించ బడేవారు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 86, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి, బెహ్‌రూత్ లిబ్నాన్ 1996).

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) ఇట్లనిరి. బదర్ యుద్ధ సందర్భములో నేను మిఖ్దాద్ బిన్ అస్వద్ (రజి)విషయంలో ఒక అద్భుతంను చూశాను. ఒకవేళ నాకు ఆ ప్రత్యేకత లభించినచో నాకు ఇతర అన్ని సత్కార్యముల కంటే అధిక పుణ్యము లభించినదని ఆ అద్భుతము విషయంలో భావించెవాడిని. వారిట్లనిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్యారాధులకు వ్యతిరేకముగా దుఆ చేయుచున్నప్పుడు మిఖ్దాద్ (రజి) హుజూర్ (స) వద్దకు చేరుకొన్ని ఇట్లు విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! మూసా (అ) సమాజీకులు అన్నట్లుగా మేము అలా ఎన్నడు అనము. అనగా ఫజ్‌హబ్ అంత వ రబ్బుక ఫఖాతిలా వలాకిన్న నుకాతిలు అన్ యమీనుక వ అన్ షిమాలిక వ బయిన యదయిక వ షిమాలిక అనగా నీవు నీ దేవుడు వెళ్ళి వారితో యుద్ధం చేయండి అని పలుకము. మేము మీ కుడివైపు మీ ఎడమ వైపు, మీ ముందు మీ వెనుకాల తప్పకుండా పోరాడుదుము. అని విన్నవించుకొనిరి. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము ఆనందముతో మెరిసిపోయెను. మిఖ్దాద్ పలికిన ఆ పలుకులు హుజూర్ (స)కు ఆనందాన్ని కల్గించాయి.

(సహీ బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఖౌలుల్లాహ్ తాలా ఇజ్ తస్తఘీసున రబ్బకుం ... హదీస్ 3952)

సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో బదర్ యుద్ధము ప్రస్తావనలో భాగంగా ఇట్లు వ్రాసి వుంది. శత్రువు వార్త తెలిసినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సంకల్పము తెలుసుకొనుటకు, ఒక వేల వారు దాడి చేసినచో వారి దాడిని ఎదుర్కొనుటకు బదర్ వైపు పయనమైరి. రౌహా ప్రాంతమునకు సమీపమున చేరుకొని బసీస్, అదీ నామము గల ఇద్దరు అనుచరులను శత్రువుల కదలికలు తెలుసుకొనుటకు బదర్ వైపు పంపించిరి. సమాచారము తెలుసుకొని వెంటనే తిరిగి రావలెనని కూడ వారిని ఆదేశించిరి. రౌహ నుండి బయలు దేరి ముస్లిములు సఫ్రా లోయలో ఒక వైపు నుండి ప్రయాణిస్తు జఫ్రాన్ వరకు చేరుకొనిరి. ఒక ప్రాంతము పేరు జఫ్రాన్. బదర్ నుండి ఒక పొద్దు

ప్రయాణ దూరమున్న ప్రాంతమిది. వ్యాపార బృందమునకు రక్షణగా ఖురైషీల ఒక బలమైన సైన్యము మక్కా నుండి వస్తుందని తెలిసినది. కావున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులందరిని సమావేశపర్చి ఈ విషయము తెలిపిరి. ఇప్పుడు ఏమి చేయాలని వారితో అభిప్రాయము కూడ అడిగిరి. అందుకు కొందరు అనుచరులు మన వద్ద ఉన్నటు వంటి ఆయుధాలను దృష్టి పెట్టుకొని చూసుకున్నచో మనం బృంద సభ్యులతో పోరాడటమే ఉత్తమము అని, తద్వారా ఆ వ్యాపార బృంద లక్ష్యము , సంకల్పము ఏమిటనే విషయం కూడ మనకు అర్థమవుతుంది, వ్యాపార బృందాన్ని కాపాడడానికి వచ్చే సైన్యంతో యుద్ధం చేయుటకు కావలసిన సామాగ్రి, ఆయుధాలు మన వద్దలేవని మనకు కొంత సమయం పట్టునని సలహా నిచ్చిరి. కాని వారి సలహాను హుజూర్ (స) ఇష్టపడలేదు.

మదీనా నుండి బయలు దేరుచున్నప్పుడు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులలో అనేకులకు మనం యుద్ధానికి వెళ్తు చున్నామనే విషయం తెలియదు. ఎందుకనగా యుద్ధంకూడ జరుగవచ్చుననే ఆలోచన వారికి లేకుండెను. వారికి కేవలం వ్యాపారం బృందానికి చెందిన వర్తమానంను గూర్చియే తెలియును కావున వారి ఉద్దేశమేమిటో తెలుసుకొనుటకు వారు బయలుదేరినారు. ఒకవేళ వారు ఏ విధమైన దాడి చేసినను ఆ వ్యాపార బృందం చిన్నగా ఉంటుంది కావున వారితో యుద్ధం చేయవచ్చులే అని భావించిరి. కాని ఒక శక్తివంతమైన సైన్యం ఎదురు పడును. దానితో యుద్ధం చేయవలసి వస్తుంది అనే ఆలోచనలు మదీనా నుండి బయలు దేరుచున్న సమయంలో అనుచరులలో అనేకులకు కలుగలేదు. కాని మొత్తానికి హుజూర్ (స) సైన్యాన్ని గూర్చి ప్రశ్నించినప్పుడు దానిని ఎదుర్కొవడానికి సమయం కావాలని ఇప్పుడే ఎదుర్కొలేమని సమాధానమిచ్చారు. అందుకే ఆ సమాధానమును హుజూర్ (స) ఇష్టపడలేదు.

మరోవైపు పెద్ద పెద్ద అనుచరులు నిలబడి విశ్వాసభరిత ఉపన్యాస ములు చేసి, ఇట్లు వేడుకొనిరి. మా ప్రాణములు, ధనము మొత్తం అల్లాహ్‌వే. మేము ప్రతి మైదానములో ప్రతి సేవకు సిద్ధముగా వున్నాము. ఈ క్రమంలోనే అప్పుడు మిఖ్దాద్ బిన్ అమర్ ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్తా! మేము మూసా అనుచరుల వలె కాదు. వెళ్ళు, నువ్వు నీ దేవుడు యుద్ధము చేయుమని మేము ఇక్కడే కూర్చుంటామని సమాధానమివ్వము. మీరు కోరిన చోట మేము మీ వెంట వుంటామని మేము సమాధామిస్తున్నాము. మేము మీ వెనుక, మీ ముందు, మీ కుడి, మీ ఎడమ వైపు యుద్ధము చేస్తాము. ఈ ఉపన్యాసము విని వారి ముఖము ఆనందముతో మెరిసి పోతుండెను. కాని హుజూర్ (స) అన్సార్‌ల నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో మరల ప్రశ్నించసాగిరి. వారు కూడ ఏదో ఒక అభిప్రాయమును వ్యక్త పర్చినచో బాగుండునని ఆశించుచుండిరి. బహుశా నేడు కూడ అన్సార్‌లు బైఅత్ అక్బా సానియా సమయంలో చేసిన వాగ్దానముపైనే అనగా మదీనాపై ఒకవేళ ఎవరైన దాడికి దిగినచో మేము వారిని ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉంటాముకే కట్టుబడి ఉన్నారా? అనే ఆలోచన హుజూర్ (స)కు కలుగుచుండెను. అందుకే అంకితభావముతో ముహాజిర్లు ఉపన్యాసాలు చేసినను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సలహాలు ఇవ్వండి అని కోరసాగిరి. కావున సాఅద్ బిన్ మఅజ్ (రజి) ఔస్ తెగకు చెందినవారు. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆకాంక్షను గ్రహించి అన్సార్ పక్షముగా నిలబడి ఇట్లు విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్! బహుశా మీరు మా అభిప్రాయమును కోరుచున్నట్లు న్నారు. దేవునిపై ప్రమాణం! మీరు సత్యవంతులని మిమ్ము మేము విశ్వసించిన తరువాత, మా చేతులను మీ చేతికి అంకితం చేసిన తరువాత మీరు మమ్ములను ఎక్కడికి తీసుకవెళ్ళిన కూడ మేము మీ వెంట వచ్చెదము. మిమ్ములను సత్యముతో అవతరింపజేసిన ఆ దేవుని సాక్షిగా తెల్పుచున్నాము ఒకవేళ మీరు మమ్ములను సముద్రములో దూకమని ఆదేశించినను మేము తప్పకుండా దూకెదము. మాలో నుండి ఒక్కరు కూడ వెనుకడుగు వేయరు. యుద్ధంలో మీరు మమ్ములను సహనశీలురుగా, ధైర్యవంతులుగా పొందెదరు. మీ కన్నులకు చల్లదనంను కల్పించు దృశ్యంను మీరు మా నుండి చూసెదరు అని ప్రసంగించిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ఆనందించిరి.

సీరు వబ్షిరు ఫ ఇన్నల్లాహా ఖద్ వ అద్‌ని ఇహ్‌ద త్తాయిఫతైని వల్లాహి లక అన్ని అన్‌జురు ఇలా మసారిఇల్ ఖౌమి అనగా అల్లాహ్ నామముతో ముందుకు వెళ్ళుము. సంతోషించుము. ఎందుకనగా అల్లాహ్ నాతో వాగ్దానము చేసెను. అవిశ్వాసుల ఆ రెండు బృందాలలో ఒకటి అనగా వ్యాపార బృందము మరియు సైన్యము ఒకదానిపై మీకు తప్పక విజయమును ప్రసాదించెదము. దేవునిపై ప్రమాణం! శత్రువుల నాయకులు హతులుగా నేల రాలడంను నేను చూస్తున్నాను. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 354-355)

మరల హజ్రత్ మిఖ్దాద్ (రజి)ను గూర్చి ఈ విధముగా కూడ ప్రస్తావన గలదు. బదర్ యుద్ధములో భాగంగా అల్లాహ్ తఆలా మార్గములో యుద్ధము చేసిన మొదటి అశ్వ రోహనుడిగా హజ్రత్ మిఖ్దాద్ సత్కారము పొందిరి. వారి గుర్రము పేరు సబ్‌హా. మరొక కథనములో ఈ విధముగా గలదు. బదర్ యుద్ధములో ముస్లిముల వద్ద రెండు అశ్వములు మాత్రమే యుండెను. హజ్రత్ అలీ (రజి) ఇట్లు తెల్పిరి. బదర్ యుద్ధ సమయంలో ముస్లిం వద్ద కేవలం రెండు గుర్రాలు మాత్రమే ఉండేవి. ఒకటి హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ (రజి) వద్ద మరియు రెండవది హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ (రజి) వద్ద. ఇబ్నే హష్షామ్ ప్రకారం బదర్ యుద్ధ సమయంలో ముస్లిముల వద్ద మూడు గుర్రాలు ఉండేవి. ఒక గుర్రము హజ్రత్ మర్సద్ బిన్ అబూ మర్సద్ (రజి) వద్ద గలదు. ఆ గుర్రము పేరు సబల్. హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమరు (రజి) వద్ద రెండవ గుర్రము గలదు. దాని పేరు బఅజజ లేదా సబ్‌హా అని గలదు. మూడవ గుర్రము హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ (రజి) వద్ద గలదు. దాని పేరు యఅసూబ్ అని గలదు. ( అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 86, దారుల్ అహయా అత్తారాసుల్ బెహ్‌రూత్ లిబ్నాన్1996) (దాలాయిలే నభువ్వత్ వ లిల్ బెహ్‌హుఖీ సంపుటి 3, పుట 39, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2002) (అస్సిరాతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్ పుట 452, అస్మా ఖైలుల్ ముస్లిమీన్ యౌముల్ బదర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు అనేక చారిత్రాత్మక పుస్తకాల అధ్యాయము తరువాత సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు. బదర్ యుద్ధ సమయంలో ముసల్మానుల వద్ద కేవలం రెండు గుర్రాలు మాత్రమే ఉన్నాయి. కొన్ని పుస్తకాలలో నేను ముందుగా తెల్పినట్లు మూడు గుర్రాలు గలవని, మరి కొన్ని పుస్తకాలలో 5 గుర్రాలు గలవని కూడ పేర్కొనడం జరిగింది.

మొత్తానికి ఈ గుర్రాలు 2 లేకా 3 లేకా 5 అనే విషయంలలో భిన్నభిప్రాయాలు ఉన్నప్పటికి ముస్లిముల వద్ద నున్న ఆయుధములు అవిశ్వాసుల వద్ద నున్న ఆయుధములలో పోలికే లేకపోవడం మాత్రం నిజం. అవిశ్వాసుల వద్ద ఉన్న ఆయుధాలను చూసినచో అందుకు భిన్నముగా ముసల్మానుల వద్ద ఎలాంటి ఆయుధాలు లేవనే చెప్పవచ్చును. అయినా కూడశత్రువుతో యుద్ధము చేయుటకు నిలబడినప్పుడు ముహాజిర్లు, అన్సార్ చేసిన ప్రతిజ్ఞను పూర్తి చేసిరి.

హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమరు కంది బనూ జుహైర్ తెగకు మిత్ర పక్షకులుగా ఉండేవారు. వారు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బదర్ యుద్ధములో పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక సారి హజ్రత్ మిఖ్దాద్ ఇట్లడిగిరి. ఓ దైవ ప్రవక్తా! నేను ఒక అవిశ్వాసికి తారసపడినప్పుడు అతడు నా ఒక చెయ్యిని ఖడ్గముతో కోసివేసి ఒక వృక్షము వెనక దాక్కొని నేను అల్లాహ్ కొరకు ఇస్లాంలో చేరినానని అనెను. ఓ దైవ ప్రవక్తా! అతడు ఇలా ప్రకటించినందున నేను ఇప్పుడు అతనిని చంపవచ్చునా? అని ప్రశ్నించెను. అందుకు అతనిని హత్య చేయకూడదని హుజూర్ సల్లం బదులిచ్చిరి. అందుకు హజ్రత్ మిఖ్దాద్ (రజి) మరల ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! అతడు నా ఒక చేతిని నరికివేసెను. ఆ తరువాతయే అతడు ఇస్లాంను స్వీకరిస్తున్నట్లు ప్రకటించెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అతనిని హతమార్చకుము. ఎందుకనగా అతనిని నువ్వు హతమార్చినచో హత్య చేయకముందు నువ్వు వున్న స్థితికి అతడు చేరుకొనును. అనగా విశ్వాస స్థితి. అతను కలిమా చదివినందున ఆ స్థాయి అతనికి లభించును. నీవు అతని స్థితికి చేరుకుందువు అనగా అవిశ్వాస స్థితికి. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ 12, హదీస్ 4019)

ఒక అంచనా పరమైన విషయాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రస్తావించబడెను. ఒకవైపు నా చేతిని నరికివేసి, మరోవైపు భయంతో కలిమను పఠించి నేను అల్లాహ్ కొరకు ఇస్లాంను స్వీకరించినాను అని అన్నప్పుడు అతనిని హత్య చేయవచ్చునా? అని ప్రశ్నించెను. కాని హుజూర్

సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు అనుమతించలేదు. ఒకవేళ ప్రతీకారం తీర్చుకున్నచో ఆ అవిశ్వాసుడు విశ్వాసుడి స్థానంను పొందును, ఈ విశ్వాసి అవిశ్వాసుడి స్థానమును పొందును.

ఇది కలిమా చదివే వ్యక్తి స్థాయి. దీనిని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ధారించిరి. కాని నేటి ఉలమాల (విద్వాంసుల), ముస్లిముల ఆచరణ స్థితిని చూడండి. ఈ హదీసు ప్రకారము వారు విశ్వాసుని స్థియిలో నిలిచినారా లేక అవిశ్వాసుని స్థాయిలో నిలిచినారా? వారు స్వయముగా గమనించవచ్చును.

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒంటే బనూ ఘఫ్ఫార్ తెగకు చెందిన ఒక కంచెలో కాపాల దారుడి సమక్షంలో మేస్తుండెను. ఆ కంచె మదీనా నుండి దూరముగా ఉండెను. ఆ కాపాల దారుడి భార్య కూడ అతని వెంటయే ఉన్నది. ఆ సమయంలో బనూ ఫిరారహ్ శాఖలో ఒకటి అయినా బిన్ హసన్ వారు బనూఘత్ఫాన్ అశ్వరోహనులతో కలిసి ఆంహుజూర్ సల్లం ఒంటెలను మరియు ఆ కాపల దారుడి భార్యను ఎత్తుకెళ్ళిరి. కాపరిని అక్కడే చంపి వేసిరి. ఈ విషయం ముందుగా హ్రజత్ సల్మా బిన్ అక్వకు తెలిసింది. వారి వెంట హ్రజత్ తల్హాబిన్ ఉబైదుల్లాహ్ గారి బానిస ఒక గుర్రమును తీసుకొనని వారిని వెంబడించిరి. మొత్తానికి సల్మా బిన్ అక్వ (రజి) మదీనా నుండి దూరముగా మక్కా వైపు ఉన్నటు వంటి సనియ్యత్ అనే నామము గల ఒక లోయ వరకు చేరుకున్న తరువాత అక్కడ వీరు ఉయయినా మరియు అతని మిత్రులను పట్టుకొనెను. కొన్ని కథనాలలో ఈ లోయ ప్రాంతము సిరిమా వైపు వెళ్ళు దారులలో ఉన్నట్లు చెబుతారు. అంతేగాకా తబూక్ యుద్ధం తరువాత మదీనా ప్రజలు ఈ ప్రాంతానికి చేరుకొని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముస్లింలకు స్వాగతం పలికినట్లు పేర్కొనడం జరిగింది. మొత్తానికి హ్రజత్ సల్మా బిన్ అక్వా (రజి) సలహు అనే కొండను ఎక్కి సహాయం కోసం ముసల్మానులను గట్టిగా పిలువడం ప్రారంభించెను. ఓ సబాహాఁ ! అని చాలా గట్టిగా పిలిచారు. ఆ తరువాత ఆ ద్రోహులపై బాణములు సందించిరి. వారిని వెంబడించిరి. వారి మార్గంను మళ్ళించిరి. హ్రజత్ సల్మా సహాయమునకు పిలిపిచినప్పుడు ఆ పిలుపును విని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువును ఎదురించుటకు బయలు దేరవలెనని మదీనాలో ప్రకటించిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటన విని అందరి కంటే మొదట వారి వద్దకు చేరిన అశ్వరోహనుడు హ్రజత్ మిఖ్దాదే.

(షరహ్ జర్కాని, సంపుటి 2, పుట 166-169, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996) (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్ సంపుటి 3, పుట 174-175, ఘజ్వ జిల్ ఖర్ద్, దారుల్ కుతుబుల్ అరబి బెహ్రూత్ లిబ్నాన్ 2008) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 63, బాబ్ ఘజ్వతుర్రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాపై దాడికి సన్నాహాలు చేసినప్పుడు ఈ విషయమును ఎంతో గుప్తముగా వుంచిరి. అనుచరులు యుద్ధానికి అన్ని విధాలుగా సన్నహాలు చేసుకుంటున్నప్పటికీ మక్కాపై దాడి చేయాలనే విషయం వారికి తెలియకుండెను. ఈ సందర్భమున ఒక బద్రి అనుచరుడు హ్రజత్ హాతిబ్ బిన్ బల్తఅ తమ అమాయకత్వము, అవివేకము వలన మక్కా నుండి వచ్చిన ఒక మహిళ ద్వారా ఒక రహస్య ఉత్తరము పంపించిరి. మక్కాపై దాడి చేసే వివరములన్నియు అందులో తెలుపబడెను. ఆ మహిళ ఆ ఉత్తరము తీసుకొని వెళ్ళిపోవుచుండగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ తఆలా ఈ విషయము తెలిపెను. కావున వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళ నుండి ఆ ఉత్తరము తీసుకొని రావలెనని హ్రజత్ అలీ, జుబైర్, మిఖ్దాద్‌ను పంపిరి. హ్రజత్ అలీ (రజి) ఉల్లేఖించిరి. రౌజహ్ ఖాక్‌లో ఈ మహిళ మీకు తారసపడును. ఆమే నుండి మీరు ఉత్తరము తీసుకొని రండి అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఆదేశించిరి. కనుక మా గుర్రములు చాలా వేగవంతముగా పరుగెత్తసాగెను. త్వరలోనే మేము ఆ మహిళ వద్దకు చేరుకొంటిమి. నీ వద్ద ఉన్నటు వంటి ఉత్తరమును మాకు ఇవ్వమని కోరగా ఆమే నా వద్ద ఎలాంటి ఉత్తరము లేదని సమాధాన మిచ్చెను. అందుకు మరల ఆమెను నీవు ఉత్తరమును మాకు ఇవ్వకున్నచో మేము నిన్ను వివస్త్రతను చేసెదమని భయపెట్టగా ఆ మహిళ తన వెంట్రుకలలో నుండి ఆ ఉత్తరమును తీసి ఇచ్చినది. మేము ఆ ఉత్తరమును ఆమె వద్ద నుండి తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించితిమి. ఒక అనుచరుడు ఆ ఉత్తరమును అవిశ్వాసులకు వ్రాసెను. అతడు అమాయకముగా వ్రాసినప్పటికి ఈ వ్యవహారము చాలా గోప్యముగా నిర్వహించవలసి యున్నందున ఎక్కడ ఈ విషయం బయట పడకుండా తగు జాగ్రతలు తీసుకోవడం జరిగింది. మొత్తానికి అల్లాహ్ తాలా ఆ ఉత్తరమును గూర్చి తెల్పినందున ఆ ఉత్తరమును తీసుకరావడం జరిగింది.

(సహి ముస్లిం కితాబుల్ ఫజాయిలుస్సహాబ, బాబ్ మన్ ఫజాయిలు అహ్లే బద్రి రజియల్లాహు అనుహుం.... హదీస్ 2494)

మూసా బిన్ యాకూబ్ తన మేనత్తకు వారు తమ తల్లితో ఈ విధముగా తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ మిఖ్దాద్ (రజి) కు సంవత్సరానికి 15 వస్కుల సంపదను ఖైబర్ సంపద నుండి ఇచ్చేవారు. సుమారు అది 200 కింటాలకు పైబడి యుండును. వాటిని మేము మువియా బిన్ అబుసుఫ్యాన్ కు ఒక లక్ష దర్హమ్‌నకు విక్రయించాము. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 86, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్రూత్ లిబ్నాన్ 1996).

ఇది వార్షిక పంట. బహుశా కొన్ని సంవత్సరాల పంటను లేదా ఒక సంవత్సరము పంటనే విక్రయించి ఉండవచ్చును. ఎందుకనగా 200 క్వింటాల పైబడి ఉన్న పంటకు ఇంత మొత్తము రాదు. యర్మూక్ యుద్ధములో కూడ హ్రజత్ మిఖ్దాద్ పాల్గొనిరి. వారీ యుద్ధములో ఖారీగా యుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధం తరువాత ప్రతి యుద్ధ సమయంలో అన్‌ఫాల్ అధ్యాయమును పఠించు ఒక సాంప్రదాయమును ప్రారంభించిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ ముస్లింలు ఈ విధానాన్ని అనుసరించారు. (తారీకుల్ తిబ్రీ, సంపుటి 4, పుట 59, దారుల్ ఫికర్ బెహ్రూత్ లిబ్నాన్ 2002).

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఒక సైన్యాన్ని పంపిరి. ఆ యుద్ధములో హ్రజత్ మిఖ్దాద్‌ను అమీర్‌గా నియమించిరి. వారు తిరిగి వచ్చిన తర్వాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లడిగిరి. ఓ అబూ మాబద్! నువ్వు నాయకత్వమును ఎలా అనుభవించితివి? వారిట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్తా! నేను బయలు దేరినప్పుడు నా స్థితి ఎట్లుండెననగా నేను నా క్రింది వారిని బానిసలుగా భావిస్తుంటిని. వారిట్లనిరి. ఓ అబూ మాబద్! అల్లాహ్ తఆలా దాని దుష్టత్వము నుండి రక్షించితే తప్ప నాయకత్వము ఇటులనే యుండును. మిఖ్దాద్ ఇట్లు వేడుకొనిరి. నిస్సందేహంగా! మిమ్ములను సత్యముతో పంపిన ఉనికి ప్రమాణముగా నేను ఇద్దరు వ్యక్తులకు కూడ నాయకత్వము వహించుటను ఇష్ట పడను. (అల్ అసాబ ఫిత్తమీజి స్సహాబ, సంపుటి 6, పుట 207-208, మఅబుద్ బిన్ మిఖ్దాద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్‌బెహ్రూత్ 2005)

హ్రజత్ మిఖ్దాద్ (రజి) ఇట్లనిరి. ఈ విషయంలో నాకు ఒక అనుభవం ఎదురైంది. అందరిని నా బానిసలుగా భావించితిని. కావున నేను ఇలాంటి బాధ్యతలు చేపట్టరాదని భావించితిని. ఎప్పుడు కూడ ఇరువురు వ్యక్తులపై కూడ అధికారిగా ఉండకూడదు. వారి నిష్టాపరత ప్రమాణము ఇట్లుండెను. అధికారి అయినచో గర్వము పుట్టవచ్చును. అందుకే ఇద్దరి వ్యక్తులకు కూడ నాయకుడగుటకు నేను ఇష్టపడనని వారనిరి. మన అధికారులందరు దీనిని గుర్తుంచుకోవలెను. మొదటగా ఆశించకూడదు. కాని అధికారిగా నియమించబడినప్పుడు ఈ పదవి దుష్టత్వము నుండి రక్షించాలని అల్లాహ్ తఆలాతో ప్రార్ధన చేయవలెను. అల్లాహ్ తఆలా ఎన్నడు అహంకారానికి గురి చేయకూడదని అతని శుభమును యాచించవలెను.

హమస్‌ను చుట్టుముట్టినప్పుడు హ్రజత్ ఉబైదహ్ బిన్ జర్రాహ్ వెంట హ్రజత్ మిఖ్దాద్ కూడ వుండిరి. ( తారీఖుల్ తిబ్రి సంపుటి 4, పుట 185, ..2002)

ఈజిప్టు విజయములో కూడ హ్రజత్ మిఖ్దాద్ పాలు పంచుకొనిరి.

(అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 4, పుట 43, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2002)

హిజ్రి 20వ సంవత్సరములో ఈజిప్ట్‌పై సైన్యం దండయాత్ర చేసినప్పుడు హ్రజత్ అమ్రూ బిన్ ఆస్ (రజి) అమీర్ అస్కర్‌లు మిక్కిలి సైన్యాన్ని పంపమని ఖిలాఫత్ ఆస్థానంలో విన్నపం చేసుకొనిరి. అందుకు హ్రజత్ ఉ

మర్ (రజి) 10వేల మంది సైన్యాన్ని 4గురు సైన్యాధికారులను పంపిరి. వారిలో హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ కూడ ఉన్నారు. ఒక ఉత్తరములో సైన్యాధిపతులు శత్రువుల వెయ్యి మంది సైన్యానికి సమానులను పంపిస్తున్నాట్లుగా కూడ వ్రాయడం జరిగింది. వాస్తవానికి ఈ సైన్యం చేరుకోవడంతో యుద్ధ స్థితియే పూర్తిగా మారిపోయింది. కొన్ని రోజులలోనే ఫిర్ఔన్ రాజ్యమంత ఏకేశ్వరుడి ఆరాధనతో నిండిపోయింది. (సీరతుస్సహాబ సంపుటి 2, పుట 286, )

జుబైర్ బిన్ నఫీర్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ మిఖ్దాద్ మా వద్దకు ఒక పనిపై రాగా, అల్లాహ్ తాలా మీకు ఆయురారోగ్యములను ప్రసాదించుగాక! మీరు ఇక్కడ కూర్చోండి మేము మీ పని చేసి పెట్టెదము అని విన్నవించు కొంటిమి. వారిట్లనిరి. సమాజ స్థితిని చూపినచో భయం వేస్తుంది. నేను మార్గం గుండా వస్తుండుగా కొన్ని తెగల వారిని కలిసాను. వారు అలజడులను కోరుకుంటున్నారు. అల్లాహ్ తాలా తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులను పరీక్షించినట్లుగా పరీక్షించబడుదురని వారు భావిస్తున్నారు. మరల వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! కుట్రల నుండి తప్పించబడిన వ్యక్తి అదృష్టవంతుడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినట్లు నేను విన్నాను. కాని ఆపదలు వచ్చినచో సహనము పాటించవలెనని వారు సల్లల్లాహు అలైహి వసల్లం హితబోధ చేసిరి. (ముఅజముల్ కబీర్ లితిబ్రాని, సంపుటి 20, పుట 252-253)

కుట్రల కోసం అనగా ఏదేని పరీక్షకాలం, కఠిన కాలం కోసం దుఆలు చేయకూడదు. వాటిని ఎన్నడు ఆశించకూడదు, ఒకవేళ అలాంటి పరిస్థితులే ఎదురైనచో సహనంను పాటించాలి. స్థిరత్వమును ప్రదర్శించాలి. అంతేగాని పిరికితనంను ప్రదర్శించకూడదు.

హజ్రత్ మిఖ్దాద్ (రజి) చాలా బరువు ఉండేవారు. అయినా కూడ వారు జీహాద్ కొరకు వెళ్ళేవారు. ఒకసారి ఒక కొంసలి ఇనుప పెట్టెను చూసెను. అది హజ్రత్ మిఖ్దాద్ (రజి) ఇనుప పెట్టెకన్న పెద్దదిగా ఉండెను. మరొకరు ఇట్లనిరి. అల్లాహ్ తాలా మిమ్ముజీహాద్ నుండి దూరం చేసినాడా?. అందుకు హజ్రత్ మిఖ్దాద్ (రజి) తౌబహ్ అధ్యాయము అనగా ఇన్ఫిరూ ఖిఫాఫన్ వ సిఖాలన్ అనగా తెలికగా ఉన్నను, బరువుగా ఉన్నను జీహాద్ చేయుము. (తౌబహ్: 41) నన్ను జీహాద్‌కు వెళ్ళమని బలవంతము చేస్తుందని సమాధాన మిచ్చిరి. వారి కుమార్తె ఇట్లనిరి. హజ్రత్ మిఖ్దాద్ (రజి) పొట్ట పెద్దదిగా ఉండేది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఖిఫాఫన్ మరియు సిఖాలన్ పదాలను విశ్లేషిస్తూ ఈ విధముగా తెల్పిరి. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ముసల్మానులతో మీరు దైవ మార్గములో జీహాద్ చేయండి అని ప్రోత్సహించడం జరిగింది. ఫలితముగా ఎలాంటి కష్టాలు ఎదురుకావని కూడ తెలుపడం జరిగింది. ఖిఫాఫన్ సిఖాలన్ ల యొక్క అర్థమేమనగా మీరు వృద్ధులైనను, యువకులైనను, ఒంటరిగా ఉన్నను, సామూహికముగా ఉన్నను, కాలిబాటన నడవ వలసి వచ్చినను, వాహానాలు ఉన్నను, మీ వద్ద ఆయుధాలు సరిపడ ఉన్నను లేకున్నను, మీకు యుద్ధ సమయంలో సరిపడు అహారం ఉన్నను లేకున్నను మీరు జీహాద్ చేయండి. (సేకరణ: హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) బోధనలు, ప్రచురితం కానివి, రిజిష్టర్ 36, పుట 1006)

ఈ సూక్తికి ఎన్నో అర్థాలు ఉన్నప్పటికి హజ్రత్ మిఖ్దాద్ (రజి) శరీరం ఊబకాయంగా ఉండడం, లేక తేలికగా ఉండడం అనే అర్థాన్ని తీసుకొనెను. అందుకు వారు తమ జీహాద్ ఆసక్తిని ఇందులో తెల్పిరి.

హజ్రత్ మిఖ్దాద్ కడుపు చాలా పెరిగిపోయెను. వారి వద్ద ఒక రోమ్ బానిస వుండెను. నేను మీ కడుపు కోసి కొవ్వు తొలగిస్తానని అతడు చెప్పెను. ( ఆ కాలంలో ఆపరేషన్‌లు ఉండేవి కావు) ఫలితముగా వారు తేలికగా ఉండ వచ్చునని భావించిరి. ఈ రోజులలో కూడ కొందరు ఇలాగే చేస్తారు. కావున అతడు హజ్రత్ మిఖ్దాద్ కడుపు కోసి కొవ్వు తీసి వేసి మరల కుట్లు వేసెను. కాని దీని వలన హజ్రత్ మిఖ్దాద్ మృతి చెందిరి. లోపల కుళ్ళిపోయినందున వారు మృతి చెందిరి. ఈ విషయమును గమణించిన ఆ బానిస అక్కడి నుండి పారిపోయెను. (అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ సంపుటి 6, పుట 161, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)

మరో కథనము ప్రకారము హజ్రత్ మిఖ్దాద్ వహన్ ఖర్వ అనగా కేన్‌ట్రాయిల్ త్రాగినందుకు మృతి చెందినట్లు పేర్కొనడం జరిగింది. అబూఫాయిదహ్ ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ మిఖ్దాద్ కుమార్తె కరీమా ఇట్లు తెలిపిరి. మదీనా నుండి మూడు మైళ్ళ దూరాన గల జుర్ఫ్ ప్రాంతములో వారు మృతి చెందిరి. అక్కడి నుండి వారి పార్థివ దేహం ప్రజలు భుజాలపై ఎత్తుకొని మదీనాకు తీసుకొచ్చిరి. హజ్రత్ ఉస్మాన్ వారి అంత్యక్రియ (జనాజ) ప్రార్థన చదివించిరి. జన్నతుల్ బఖీలో వారు సమాధి చేయబడిరి. హిజ్రి 33వ సంవత్సరములో హజ్రత్ మిఖ్దాద్ (రజి) మృతి చెందిరి. వారు మృతి చెందిన సమయంలో వారి వయస్సు 70 సంవత్సరాలు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 87, దారుల్ అహయా అత్తరాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996).

ఇబ్నే బురైద్ తన తండ్రితో ఈ విధముగా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నలుగురిని ప్రేమించాలని అల్లాహ్ తఆలా నన్ను ఆదేశించెను. అతడు కూడ వారిని ప్రేమిస్తానని నాకు తెలిపెను. ఓ దైవ ప్రవక్తా! వారెవరని అడగగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. సమయాను కూలతను బట్టి వారు ఉందురు. మొత్తానికి కథనము మాత్రము ఇదే. మరల హుజూర్ (స) ఇట్లనిరి. వారు అలీ, అబూజర్, సల్మాన్, మిఖ్దాద్.

(సునన్ ఇబ్నే మాజా, ముఖద్దమల్ ముఅల్లుఫ్, బాబ్ ఫజలు సల్మాన్... హదీస్ 149)

హజ్రత్ అలీ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రతి ప్రవక్తకు 7గురు చొప్పున ప్రతినిధులను ఇవ్వడం జరిగింది. కథకుడు ఇలా తెలిపెను. హజ్రత్ అలీ (రజి) మిత్రుల పదానికి బదులుగా నాయకులు పదాన్ని ఉపయోగించారు. కాని నాకు 14 మందిని అనుగ్రహించడం జరిగింది. వారు ఎవరు? అని మేము ప్రశ్నించగా, హజ్రత్ అలీ (రజి) ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. వారిలో ఒకరు నేను అనగా హజ్రత్ అలీ(రజి), నా ఇరువురు కుమారులు అనగా హసన్ హుస్సేన్, జఅఫర్, హంజ, అబూబకర్, ఉమర్ , ముసయ్యిబ్ బిన్ ఉమర్, బిలాల్, సల్మాన్, అమ్మార్, మిఖ్దాద్, హుజైఫా, అబూజర్, అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి)లు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, ...హదీస్ 3785). పవిత్ర ఖుర్ఆన్‌లో అన్ఆమ్ ఆధ్యాపు సూక్తి ఇలా గలదు.

అనగా తమ ప్రభువును, అతని సంతోషంను కోరుచూ ఉదయం సాయం కాలము పిలుచువారిని నీవు తిరస్కరించకుము. వారి కార్యములోని ఏ భాగం కూడ నీ బాధ్యత కాదు. నీ కార్యములోని ఏ భాగము కూడ వారి బాధ్యత కాదు. కనుక అయినను నీవు వారిని తిరస్కరించినచో నీవే అన్యాయులలోని వాడవగుదువు. (అన్ఆమ్: 53)

హజ్రత్ సఅద్ (రజి) ఈ సూక్తిని గూర్చి ఈ విధముగా తెల్పిరి. ఇది కూడ ఇబ్నే మాజాకు చెందిన హదీస్‌యే. ఈ సూక్తిలో 6గురు వ్యక్తులను తెలుపబడింది. వారిలో ఒకరు నేను అనగా సఅద్, ఇబ్నే మస్‌వూద్, సుహైబ్, అమ్మార్, మిఖ్దాద్, మరియు బిలాల్‌లు.

హజ్రత్ సఅద్ (రజి) మరల ఇట్లు తెల్పిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఖురైష్‌లు ఈ విధముగా విన్నవించుకొనిరి. మేము వారిని అనుసరించము. కావున మీరు వారిని మీ నుండి దూరం చేసుకొనుము. కథకుడు మరల ఇట్లు తెలిపెను. ఈ కారణం చేతనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హృదయంలో అల్లాహ్ కోరిన ఈ విషయం కదలాడింది. అనగా ఈ సూక్తి. అనగా తమ ప్రభువును, అతని సంతోషంను కోరుచూ ఉదయం, సాయంత్రము పిలుచువారిని నీవు తిరస్కరించకుము.

(సునన్ ఇబ్నే మాజా, హదీస్ 4128)

మొత్తానికి ఈ సూక్తి ఏ కారణం చేత అవతరించినను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం వారికి ఈ విధముగానే సమాధాన మునిచ్చారు. (అల్ అసాబ ఫిత్తమీజ్, సంపుటి 6, పుట 160, 2005)

ఈ కథనమును కూడ కొద్ది సమయం ముందే తెలుపడం జరిగింది. హజ్రత్ మిఖ్దాద్ ఇట్లు తెలిపిరి. ఒక రోజు నేను పెరటికి వెళ్లగా బఖీ అనే ప్రాంతమునకు వెళ్ళాను. ఆ కాలంలో ప్రజలు రెండు మూడు రోజులకు ఒకసారి కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం వెళ్ళేవారు. కావున వారు కూడ కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం ఒక మైదానంలోకి వెళ్ళారు. ఆ క్రమములో వారొక ఎలుకను చూచిరి. అది ఒక రంధ్రము నుండి ఒక దీనార్ (రూపాయి) తీసుకొచ్చెను. మరల లోనికి వెళ్ళి మరొక దీనార్ తీసుకొచ్చెను. ఇలా అది మొత్తం 17 దీనార్లు బయటికి తీసెను. అనంతరం ఒక ఎర్రటి వస్త్రము

బయటికి తీసుకొచ్చెను. హజ్రత్ మిఖ్దాద్ ఇట్లు తెలిపిరి. నేను ఆ వస్త్రమును లాగినప్పుడు మరొక దీనార్ బయటపడెను. ఇలా మొత్తం 18 దీనార్లు అయినవి. నేను వాటిని తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని, వారికి ఈ విషయమంతా తెలిపితిని. ఓ దైవ ప్రవక్తా! దీనిలోని దానము తీసుకోగలరని వేడుకొంటిని. వారిట్లనిరి. దీనికి దానము లేదు. వీటిని తీసుకెళ్ళు. అల్లాహ్ తఆలా వీటిలో నీ కొరకు శుభము కలిగించుగాక! మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రశ్నించిరి. బహుశా నీవు ఆ రంధ్రములో చేయి పెట్టి ఉంటావు?. అందుకు వారు అల్లాహ్ ప్రమాణముగా తెల్పుచున్నాను! నేను ఎలుక రంధ్రములో చేయి పెట్టలేదు. అల్లాహ్ తాలాయే  నా కొరకు ఈ విధముగా ఏర్పాట్లు చేసెను అని సమాధానమిచ్చిరి. (సునన్ ఇబ్నే మాజా, హదీస్ 2508)

మరల జుబైర్ బిన్ నుఫైర్ ఇలా తెలిపెను. ఒకరోజు మేము హజ్రత్ మిఖ్దాద్ (రజి)తో ఒక సమావేశంలో కూర్చున్నాము. అక్కడి నుండి ఒక వ్యక్తి వెళ్ళేను. అతడు వెళ్ళుచూ వెళ్ళుచూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని చూసినవారి కళ్ళు ఎంతటి శుభప్రదమైనవో, దేవునిపై ప్రమాణం! మీరు (రజి) చూసినట్లుగా మాకు కూడ చూడాలనే కోరిక గలదు. అని అనుకుంటూ వెళ్ళేను. అతడు అనుచరుల వైపు చూస్తూ మీరు చూసినట్లుగా మేము చూసినచో ఎంత బాగుండును అని పలుకెను. ఈపలుకులు వినగా హజ్రత్ మిఖ్దాద్ (రజి) కోపం వచ్చినది. ఆ వ్యక్తి వైపు చూస్తు వెంటనే ఇలా సమాధానమిచ్చిరి. అల్లాహ్ తాలా అతనిని దూరముగా ఉంచినప్పుడు ఆ కాలపు ఏ విషయం అతనిని ఆ కాలం చూసినచో బాగుండునని తలపిస్తుంది . ఒకవేళ ఇతడు ఆ కాలంలో ఉన్నచో ఏ స్థాయిలో ఉండేవాడో మాకు మాత్రం అర్థం కావడం లేదు. మరల వారిట్లనిరి. అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంను నరకంలోకి వెళ్ళువారు కూడ చూశారు. ఎందుకనగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వీకరించలేదు. హుజూర్ (స) సత్యతకు సాక్ష్యముగా నిలువలేదు. ఇప్పుడు ఇతడు అంటున్నాడు, ఒకవేళ ఆ కాలంలో ఉంటే ఇతడు ఏ స్థితిలో ఉండేవాడో ఎవరికి తెలుసు, విశ్వసించేవాడో, లేక తిరస్కరించి నరకంనకు పోయేవాడో.

మరల వారిట్లనిరి. మీరు అల్లాహ్‌కు కృతజ్ఞతలు ఎందుకు తెలుపడం లేదు. అతడు మిమ్ములను కేవలం అతనిని గుర్తించే సమయంలోనే పుట్టించాడు. ఎలాంటి అన్యారాధన లేదు. మీ సృష్టికర్తను గుర్తించుము, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుము. మీ ప్రవక్త తీసుకొచ్చిన ధర్మశాస్త్రాన్ని బలపర్చుము. ఇతరుల నుండి పరీక్షించకుండా మిమ్ములను కాపాడెను.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. భావితరాలలో ధర్మము కొనసాగుటకు ఈ క్రింది దుఆ ఎల్లప్పుడు చేయవలెను. అల్లాహ్ తఆలా శుభములకు కృతజ్ఞతలు తెలుపవలెను. ఆ దుఆ ఇట్లు గలదు.

وَالَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَا هَبْ لَنَا مِنْ اَزْوَاجِنَا وَذُرِّيّٰتِنَا قُرَّةَ اَعْيُنٍ

(అల్‌ఫుర్ఖాన్:75) అనగా ఓ మా ప్రభవు! మాకు మా జీవిత సహచరణుల నుండి, మా సంతానము నుండి మా కళ్ళకు చల్లదనమును ప్రసాదించుము.

హజ్రత్ అనస్ (రజి) ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తి పవిత్ర ఖుర్‌ఆన్ పఠిస్తున్నట్లు వినిరి. అతడు గట్టి ధ్వనితో పఠనము చేయుచుండెను. ఇతడు దైవభీతి గల వ్యక్తి అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. అప్పుడు హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమర్ పఠనము చేయుచుండిరి.

ఇస్లాం వాస్తవికతను అర్థము చేసుకొను అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కలిగించుగాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో యుండు హక్కు చెల్లించుటకు అనుగ్రహించుగాక! తమలో దైవభీతి కలిగించుకొనుటకు అనుగ్రహించుగాక! ☆ ☆ ☆

ఆ తరువాత హుజూర్ గారు ఇలా తెల్పిరి: ఇస్లాం వర్గాలలో అహ్మదియ్య జమాఅత్  ఒక వర్గముగా చెప్పుకోవచ్చును. ఇస్లాం స్థాపకులు  హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం 1400 సంవత్సరాలకు  పూర్వం చేసిన ఒక భవిష్యవాణి ప్రకారముగా ఈ అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడినది. అందువలనే ఈ వర్గీయులు ఇతర ముస్లిం వర్గీయుల కన్న ఒక ప్రత్యేకతను సంతరించుకొని యున్నారు. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్  ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలు అనేక వర్గాలలో విడిపోవుదురని నిశ్చయముగా తెల్పినారు, కాని ఆయా వర్గాలలో ఏ ఒక్క వర్గపు ప్రత్యేకతను గూర్చి చర్చించలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ భవిష్యవాణిలో  ఒక విపత్తు కాలమును గూర్చి అనగా ముస్లింలు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను  మరిచిపోవుదురు. వారి ఆచరణలు ధార్మికతకు కట్టుబడి ఉండవని తెల్పుచూ అట్టి ఆధ్యాత్మిక అంధాకార కాలములో అల్లాహ్ తాలా ఒక వ్యక్తిని వాగ్దాత మసీహ్‌గా, వాగ్దాత ఇమాంగా అవతరింప జేయును, అతడే ప్రపంచమంతట శాంతి ప్రధమైన ఇస్లాం బోధనలను వ్యాపింపజేస్తూ ఇస్లాం ఘనతను ప్రకాశింపజేయునని శుభవార్త నందించిరి.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: మా అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారే ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం వాగ్దాత మసీహ్‌గా, వాగ్దాత ఇమాంగా అవతరించారని అహ్మదీయులమైన మేము విశ్వాసిస్తాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితంలో స్వచ్ఛమైన ఇస్లాం బోధనల పైన అవగాహనను పెంచుతూ ఇస్లాం యొక్క వాస్తవికతను ప్రపంచమంత వ్యాపింపజేసినారు.

కావున అన్నింటికన్న ముందుగా నేను  మీకు తెల్పునదేమనగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఏదేని నవీన సిద్ధాంతాలను కల్గిన లేదా నూతన ఇస్లాంను ప్రవేశపెట్టు వర్గం కాదని  గ్రహించగలరు. మేము కేవలం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను మాత్రమే ఆచరించు వారలము. ఆ విశిష్టమైన బోధనలను ఒకవేళ రెండు పదాలలో చెప్పదలచినచో ఆ పదాలు ఈ విధముగా ఉండును. ఒకటి మన సృష్టి కర్తను ప్రేమిస్తూ అతని హక్కులను  చెల్లించడం, రెండవది అతని ప్రాణులను ప్రేమిస్తూ ఆయా ప్రాణుల హక్కులను  నెరవేర్చడం.

దేవుని ప్రాణుల పట్ల ప్రత్యేకించి ప్రాణకోటిలో అత్యుత్తముడైన మానవుల పట్ల ప్రేమాభిమానాలను కురిపిస్తూ, వారి పట్ల సానుభూతి చూపమని ముసల్మానులకు బోధించడమైనది. అదే విధముగా అహ్మదీయులమైన మేము శాంతియుత వాతవరణంను నెలకొల్పు ముస్లిములమని, ఇతర ధర్మాల వారితో, ఇతర వర్గాల వారితో  సన్నిహిత భావాలతో, ప్రేమానురాగాలతో సత్సంబంధాలను కొనసాగించుటకు  ప్రయత్నిస్తున్నామనే విషయం వాస్తవమని  చెప్పుకోవచ్చును. అంత మాత్రమున మేము ఏదో ఇస్లాం నుండి వైదొల్గినట్లు గాని, లేదా ఇస్లాం బోధనలలో ఏదేని  మార్పులు చేర్పులు చేశామని గాని దీని అర్థం కాదు.  కేవలం మేము స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ఆచరించడమే ఈ మా ప్రయత్నానికి మూల కారణం. నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ హక్కులను మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చడమే ఇస్లాం ప్రాథమిక సిద్ధాంతాల పునాది.

ముసల్మానులను ఈ రెండు ప్రాథమిక సిద్ధాంతాలను  ఏ విధముగా ఆచరించి చూపమని పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశించినదో దానిని గూర్చి మీకు విడమర్చి చెప్పెదను. పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ప్రథమ ఆధ్యాయపు ప్రథమ సూక్తిలోనే ఈ విధముగా తెలుపడమైనది, అపార దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడు, పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ నామము. రెండవ సూక్తిలో ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. మూడవ సూక్తిలో మరల అపార దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడు, పరమ కారుణ్య మూర్తి అని బోధించడమైనది.

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని  వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా  గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 02-09 JAN 2020 Issue No. 1-2.

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి యూరప్ పర్యటణ విశేషాలు:

( శనివారం)

నేడు తాహిర్ భవనంలో శాంతి సదస్సు సమావేశంను నిర్వహించారు. సాయంత్రం 5:10 ని॥ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తాహిర్ భవనంలోని ఒక సమావేశ ప్రాంగణములోనికి అడుగిడిరి. ఈ సదుస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌ॥ వాన్ పట్టణపు మేయర్ గౌ॥ మౌరిజియో బెవిలక్వా, మాజి పార్లమెంట్ సభ్యులు గౌ॥ డిబ్రాషిలిట్, కౌన్సిలర్ సిటి ఆఫ్ వాన్ కే ఎడ్రిసిజ్ గౌ॥ మెరిలిన్ లిఫ్రిటి గార్లు కూడ తాహిర్ భవనంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి రాక కోసం మరియు భేటి కోసం నీరిక్షించసాగిరి.

హుజూర్ అన్వర్ అయ్యదల్లాహు తాలా అతిథుల పుర్వాపరాలు తెలుసుకున్న పిదప వారి కుశలంను అడిగి తెలుసుకొనిరి.

హుజూర్ అన్వర్ గారు మాజి పార్లమెంట్ సభ్యులు గౌ॥ డిబ్రాషిలిట్ గారిని లండన్‌కు రావలసిందిగా ఆవ్వానించిరి. వీరు 22 సం॥ పాటు పార్లమెంట్ సభ్యులుగా ఎన్నుకొనబడిరి. కొన్ని అనివార్య కారణాల వలన పార్లమెంట్ హిల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వీరు పాల్గొనలేక పోయిరి. జమాఅత్ కార్య నిర్వాహకుల ద్వారా వారికి ఆ సమావేశపు ఆహ్వానం అందలేదు.

హుజూర్ గారి రాకకు పూర్వమే ప్రాంగణము అతిథులతో నిండిపోయినది. నేటి ఈ శాంతి సదుస్సు కార్యక్రమానికి 614 మంది అహ్మదియ్యేతర, ముస్లిమేతర అతిథులు హాజరైనారు. వీరిలో వివిధ పట్టణాలకు చెందిన మేయర్స్, కౌన్సిలర్స్, పాత్రికేయులు, డాక్టర్స్, ప్రొఫేసర్స్, టీచర్స్, న్యాయవాదులు మరియు వివిధ శాఖలకు చెందిన అనేక మంది అధికారులు ఉన్నారు.

5:15 ని॥ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ప్రాంగణములోని సభా వేధిక వద్దకు చేరుకొనిరి.

పవిత్ర ఖుర్‌ఆన్ పఠణముతో కార్యక్రమము ప్రారంభము కాగా, చిరంజీవి సాఫిర్ బాజ్వా, విద్యార్థి జామియా అహ్మదియ్య కెనడా పవిత్ర ఖుర్‌ఆన్ పఠణము చేసి ఆంగ్ల మాధ్యమములో అనువాధమును చదువి వినిపించిరి.

**వాన్ పట్టణపు మేయర్ గారి ఉపన్యాసం.**

తదుపరి వాన్ పట్టణపు మేయర్ గౌ॥ మారిజియో బెవిలక్వా గారు తన ఉపన్యాసమును ప్రారంభించిరి.

అస్సలాము అలైకుం ఖలీఫతుల్ మసిహ్ మరియు గౌ॥ కెనడా అధ్యక్షుల వారు!

నేను వాన్ పట్టణములో గల 3,25,000 వేల మంది ప్రజల తరుపున మీకు స్వాగతం పలుకుచున్నాను. మేము మీ పర్యటణ కోసం ఎదురుచూస్తూ ఉన్నాము. నాకు గుర్తున్నంత వరకు ఇది హుజూర్ గారి నాలుగవ పర్యటణ. ఈ జమాఅత్‌ను గూర్చి మేము ఆలోచించినచో, ప్రతి సారి మా ముందుకు “ అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు” అనే నినాధం పునరావృత్తం మవుతుంది. సాధారణముగా మనము ప్రేమను నామవాచకముగానే ఉపయోగించుకుంటాము. కాని ఒకవేళ ఆ ప్రేమను మనము క్రియా రూపకంలో ఉపయోగించుకోదలచినచో క్రియా రూపకమును నిరూపించుటకు మనము ప్రేమను ప్రదర్శించవలసి యుండును. అదే విధముగా నేను హుజూర్ గారిని గూర్చి ఆలోచించినచో అన్నింటికన్న ముందు హుజూర్ గారి ప్రేమా, అభిమానం, సానుభూతితో కూడిన సందేశం కనుల ముందు కదులాడుతుంది. ప్రపంచానికి ఈ సందేశంతో పాటు అంతర్జాతియ్య ధార్మిక సంప్రదింపులు, అంతర్జాతియ్య ధార్మిక సమానత్వంలు కూడ చాలా అవసరం. ఈ విషయంను గూర్చి గతంలో ఖలీఫతుల్ మసీహ్ క్యాపిటల్ హిల్ వాషింగ్ టన్ డీ.సి, యురోపియన్ పార్లమెంట్ మరియు బ్రిటిష్ హౌజ్ ఆఫ్ పార్లమెంట్‌లో ఎంతో సామరస్యముగా వివరించిరి. మానవ హక్కుల చెల్లింపులు, అంతర్జాతియ్య సంప్రదింపుల ఆంశంపై హుజూర్ గారు తమ ప్రసంగాలలో ఎంతో స్పష్టముగా, విడమర్చి తెల్పిరి. మానవ మనుగడకు చెందిన వివిధ శాఖాధిపతులు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, రాజకీయ నాయకులు, ధార్మిక వేత్తలు మొ॥ వారు ఎందరో వారి ప్రతి కార్యక్రమములో పాల్గొనుచున్నారు.

హుజూర్ ! మీరు అభివృద్ధి చెందిన దేశాల శ్రేయస్సు వైపు ప్రత్యేక శ్రద్దను కనబర్చారు. ప్రత్యేకించి సాంప్రదాయము, ఆహారము, స్వచ్ఛమైన నీరు, విధ్యుత్ వంటి మౌలిక సౌకర్యాల సేకరణ విషయంలో మీరు మాకు ఎన్నో విలువైన సూచనలు ఇచ్చారు. మీరు మీ ఆచరణలలో కూడ ప్రేమను వ్యక్తపర్చుతారని తెలుపుటకు నేను ఈ చిన్న ఉదాహరణను తెలుపడం జరిగినది.

ఖలీఫతుల్ మసీహ్ మన వద్దకు తీసుకవచ్చిన ఈ వైభవోపేతమైన సందేశము విశ్వాసము, సౌభ్రాంతుత్వంతో కూడినది. ఈ కార్యక్రమము యొక్క ఉద్ధేశము ఏమిటి?. ఆ ఉద్ధేశమేమనగా మనమందరము ఏకమై రాబోవు కాలంలో ఒక మార్పును సృష్టించుటకు ప్రయత్నించవలెను. అందుకై మనము కేవలం ఆలోచనలకు, దుఆల వరకే పరిమితమై యుండకుండా అంతకు మించి ప్రయత్నించవలసిన అవరసము మనకు ఎంతైన గలదు. అనగా ఆచరణాత్మకముగా కూడ మనము ప్రయత్నించి చూపాలి. ఆలోచనలు, దుఆలు చేసిన తరువాత ఆచరణాత్మకమైన ఒక ప్రణాళికను కూడ రూపొందించుకోవలసిన అవసరము మనకు ఎంతైన గలదు. అప్పుడే మనము మానవ లక్ష్యము నేరవేర్చుటలో ఉన్నత స్థాయికి చేరిన వారమగుదుము.

ఈ సంవత్సరము కెనడా జమాఅత్ తన 50 వ వార్షికోత్సవమును జరుపుకొనుచున్నందున అనేక రకాల కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. జమాఅత్ అహ్మదియ్య మన దేశంలో ఎన్నో విధాల మానవ సేవ కార్యక్రమాలను చేపట్టినట్లు మనము అంగీకరించవలెను. అంతేగాకా జమాఅత్ అహ్మదియ్య మనతో అనుసంధానమై యున్నట్లుగా పట్టణ ప్రాంతపు జీవనంలో మనకు ప్రతిరోజు అనిపిస్తుంది. ఈ ప్రాంతము శాంతి ప్రధమైన ప్రాంతముగా పిలువబడుచున్నది. ఎందుకనగా ఈ ప్రాంతము నుండి ప్రేమానురాగాలు అధికముగా ప్రదర్శించబడుతాయి. ఈ ప్రాంతములో కేవలం ప్రేమనే విజయము సాధించును. ఈ ప్రేమయే అన్ని రకాల సమస్యలను కప్పిపుచ్చుతుంది. అంతేగాకా ఇతర సంఘాల వారు కూడ అనుసరించు ఏకైక జమాఅత్ ఇది.

నేనిప్పుడు కొద్ది సమయంలోనే జమాఅత్ అహ్మదియ్య ప్రవేశ పెట్టిన పథకాలను గూర్చి మీ ముందు వివరించెదను. వారి పథకాలలో “మీట్ ఏ ముస్లిం ఫ్యామిలి ” అనే పథకము ప్రజలలో ఉన్న విభేధాలను దూరం చేసి దేశంలో ఉన్న కెనడా ప్రజలందరిని ఏకం చేయుటకు ఎంతగానో దొహద పడుతుంది.

“స్టాప్ దా క్రైసెస్” ఈ పథకము ద్వారా దేశమంతట ఉగ్రవాదమునకు వ్యతిరేకముగా పోరుడుచున్నది. అందుకు తగిన వీడియోలు మరియు ఉపన్యాసాలను సిద్దము చేసి ప్రజలను పోరాడునట్లు చేస్తున్నది. ప్రత్యేకించి యువతలో ఇలాంటి ఆలోచనలు రేకెత్తకుండా అడ్డుకొంటుంది.

“ జీసెస్ హిజాబి” అనే పథకము ద్వారా ఇస్లాంలో ముస్లిం మహిళల పట్ల అనుమానాలను అసమానతలను దూరం చేస్తూ అందుకు తగిన సమాధానములను ఇస్తుంది.

హుజూర్ అన్వర్ తమ ప్రసంగమును బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం తో ప్రారంభించిరి. ఆ తరువాత హుజూర్ అన్వర్ ఈ విధముగా ప్రసంగించిరి. గౌరవనీయులైన అతిథులందరికి అస్సలాము అలైకుం వరహ్మాతుల్లాహి వభర్‌ఖాతహు.

మీ అందరిపై అల్లాహ్ తాలా యొక్క కరుణ, శుభములు వర్షించు గాకా!. మీరందరు మా ఆహ్వానమును స్వీకరించి ఎంతో అభిమానంతో ఇక్కడికి వచ్చినందుకు ముందుగా నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

(15వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz